హంద్రీ నీవా కాలువలో అల్లం లారీ బోల్తా

తవణంపల్లె, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త: గూగుల్ మ్యాప్ చూస్తూ దారి తప్పి వస్తున్న అల్లం లోడ్ లారీ మండంలోని జొన్నగురకల గ్రామ సమీపంలోని రాకాసి కొండల వద్ద హంద్రీ-నీవా కాలువలో అదుపుతప్పి బోల్తా పడిన సంఘటన శనివారం వేకువజామున జరిగింది, స్థానిక పోలీసుల కథనం మేరకు వివరాలిలావున్నాయి. కర్నాటక రాష్ట్ర హసన్ నుండి అల్లం లోడ్‌తో అస్సాంకు బయలు దేరిన లారీ గూగుల్ మ్యాప్ చూస్తూ దారి తప్పి జొన్నగురకల-తుంబకుప్పం రోడ్డు మీదుగా వస్తూ రాకాసి కొండల వద్ద హంద్రీ-నీవా కాలువ వద్దకు రాగా అదుపుతప్పి సుమారు 20 అడుగుల లోతు కాలువలో బోల్తా పడింది. ఈప్రమాదంలో లారీలో ప్రయాణిస్తున్న దర్శన్, మనోజ్, రోహిత్‌లు సురక్షితంగా బయల పడ్డారు ఈమేరకు సంఘటనా స్థలాన్ని పోలీసులు పరిశీలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

జాతీయ ఇన్‌కంటాక్స్ బిల్లు సెలెక్టెడ్ కమిటీ సభ్యులుగా ఎంపీ దగ్గుమళ్ళ

చిత్తూరు, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త: పార్లమెంటులో తెలుగుదేశం డిప్యుటీ ఫ్లోర్ లీడర్‌గా వ్యవహరిస్తున్న చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావును కేంద్ర ప్రభుత్వం జాతీయ ఇన్‌కమ్‌టాక్స్ బిల్లు సెలెక్టెడ్ కమిటీ సభ్యులుగా నియమించింది. ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు ఇప్పటికే జాతీయ ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ పార్లమెంటు కమిటీ సభ్యులు, జాతీయ ఫార్మా ఎరువులు, రసాయనాల స్టాండింగ్ కమిటీ సభ్యులు, జాతీయ సోషల్ జస్టిస్ అండ్ ఉమెన్ వెల్ఫేర్ మంత్రిత్వ శాఖలో కన్సల్టెటివ్ కమిటీ సభ్యులుగా విధులు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వం నూతనగా ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావును జాతీయ ఇన్‌కంటాక్స్ బిల్లు సెలెక్టెడ్ కమిటీ సభ్యులు నియమించి కేంద్ర రైల్వే అన్సల్టెటివ్ కమిటీల్లో పని చేసే అవకాశం కల్పించింది.

అర్హులందరికీ కేంద్ర ప్రభుత్వ పథకాలు

జిల్లా సమగ్ర అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేసి ఇవ్వండి
జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ సమావేశంలో ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు

చిత్తూరు, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా జిల్లా అధికారులు సమన్వయంతో విధులు నిర్వర్తించాలని, అలాగే జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేసి సమర్పించాలని ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని సమావేశభవనంలో శనివారం ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు అధ్యక్షతన జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ(దిశ) సమావేశం కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీ మాట్లాడుతూ జిల్లా అభివృద్ధికి అవసరమైన నిధుల మంజూరుకు కలెక్టర్ ద్వారా ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపాలని, ప్రతిపాదనలను క్షుణ్ణంగా, శాస్త్రీయంగా తయారు చేయాలన్నారు. పశు సంవర్ధక, ఉద్యానశాఖలు, రోడ్ల నిర్మాణం, వైద్య రంగాలకు సంబంధించిన ప్రతినాదనలు సిద్ధం చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే నిధులను సకాలంలో సద్వినియోగం చేసుకుని జిల్లా సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఎంఎస్ ఎంఇల ద్వారా ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు బ్యాంకులు రుణాల మంజూరుకు చర్యలు చేపట్టాలని, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు పెంపొందించడానికి అధికారులు దృష్టి పెట్టాలన్నారు. జిల్లాకు అవసరాల మేరకు నిధులు రాబట్టడానికి జిల్లా యంత్రాంగం ప్రజాప్రతినిధులను సమన్వయం చేసుకుని విధులు నిర్వహించాలన్నారు. ఉపాధి హామీ పథకం నిధుల ద్వారా దారిద్ర్య రేఖకు

జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ

దిగువ వున్న వారు అభివృద్ధి చెందేలా చర్యలు తీసుకోవాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే పథకాల్లో రిజర్వేషన్ల మేరకు అభ్యర్థులను పక్కాగా ఎంపిక చేయాలన్నారు. జల్‌జీవన్ మిషన్ కార్యక్రమంపై ఎంపీ సమీక్షిస్తూ రానున్న వేసవిని దృష్టిలో వుంచుకుని గ్రామీణ ప్రాంతాల్లో మంచినీటి సమస్య తలెత్తకుండా పక్కాగా ఏర్పాట్లు చేపట్టాలని ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులను ఆదేశించారు. నేషనల్ హెల్త్ మిషన్ కింద కేంద్ర ప్రభుత్వం అందించే నిధులను సకాలంలో సద్వినియోగం చేసి ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేలా కృషి చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం సుమారు 65 పథకాలను అమలు చేస్తోందని ఈ పథకాలు అర్హులందరు సద్వినియోగం చేసుకురి ఆర్థికంగా ముందడుగు వేసేలా చర్యలు చేపట్టాలన్నారు. కలెక్టర్ సుమిత్‌కుమార్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ద్వారా 90 లక్షల పని దినాలు లక్ష్యంగా నిర్ధేశించుకుని 75 లక్షల పనిదినాలు కల్పించడం జరిగిందని, మెటీరియల్ కాంపొనెంట్ కింద రూ.150 కోట్లు మంజూరు చేశామని, ఇందులో రోడ్డు నిర్మాణాలకు 1,600 రోడ్లకు సంబంధించి వంద కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నామన్నారు. అలాగే పుంగనూరు నియోజకవర్గంలో చెరువుల నిర్మాణం, పైప్‌లైన్ల నిర్మాణాలకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లాలో రెండు ఎస్సీ నియోజకవర్గాలు వుండగా ఈ నియోజకవర్గాల్లో సిమెంటు రోడ్ల నిర్మాణాలు చేపట్టాలని పంచాయతీరాజ్ ఎస్ఇను ఆదేశించడం జరిగిందన్నారు. సమావేశంలో జడ్పీ సిఇఓ రవికుమార్‌నాయుడు, పంచాయతీరాజ్ ఎస్ఇ చంద్రశేఖర్‌రెడ్డి, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ విజయకుమార్, డ్వామా పిడి రవికుమార్, హౌసింగ్ పిడి గోపాల్ నాయక్, జిల్లా విద్యాశాఖ అధికారి వరలక్ష్మీ, సమగ్ర శిక్ష ఎపిసి వెంకటరమణ, బీసీ కార్పొరేషన్ ఇడి శ్రీదేవి, జిల్లా వ్యవసాయ అధికారి మురళీ కృష్ణ, జిల్లా ఉద్యానశాఖ అధికారి మధుసూధన్‌రెడ్డి, పశుసంవర్ధక శాఖ జెడి డాక్టర్ ప్రభాకర్, జిల్లా ప్రణాళిక అధికారి సాంబశివారెడ్డి, ఎల్డీఎం హరీష్, జిల్లా స్త్రీ శిశు సంక్షేమశాఖ అధికారి వెంకటేశ్వరీ, డిఎస్ఓ శంకరన్, డిఎంహెచ్ఓ డాక్టర్ సుధారాణి, చిత్తూరు మున్సిపల్ కమీషనర్ నరసింహప్రసాద్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

నడకమార్గంలో చిరుతలు!

ఆంక్షలు అమలు తప్పనిసరి
రాత్రి 9గంటలకు నడకమార్గం క్లోజ్

తిరుమల,ఫిబ్రవరి 15ప్రభాతవార్తప్రతినిధి: తిరుమలకు నడచివచ్చే అలిపిరి నడకమార్గంలో చిరుతల సంచారం మొదలైంది. వేసవికి ముందే చిరుతలు నడకమార్గాలవైపు వస్తుండటంతో టిటిడి భక్తుల భద్రతకు చర్యలు తీసుకుంది. మధ్యాహ్నం 2గంటల తరువాత 12ఏళ్ళ పిల్లలను అనుమతించరు. రాత్రి 9గంటల తరువాత భక్తులను అనుమతించకుండా నడకమార్గాన్ని మూసివేస్తారు. తిరుమల కాలినడక మార్గాల్లో, ఘాట్‌రోడ్లలో తరచూ చిరుతలు సంచరిస్తూ భక్తులను భయాందోళనకు గురిచేస్తున్నాయి. గత మూడునెలల క్రిందట చిరుతల సంచారంతో ఏకంగా రాత్రి 9గంటల తరువాత ఉదయం 6గంటల వరకు ఘాట్‌లో ద్విచక్రవాహనాల ప్రయాణాన్ని నిషేధించిన టిటిడి తాజాగా కాలినడకమార్గంలో గురువారం రాత్రి 7వమలుపు వద్ద చిరుతపులి సంచరించడంతో భక్తుల భద్రతకు మరిన్ని ఆంక్షలు అమలుచేసింది. భక్తులను అప్రమత్తం చేస్తున్నారు. 70మంది భక్తులను గుంపులుగా విజిలెన్స్ సిబ్బంది భద్రత నడుమ పంపుతున్నారు. వేసవిలో ఆహారం కోసం అడవిలో దారితప్పి నడకమార్గాల్లో, ఘాట్‌రోడ్లపై వస్తుంటాయని, ఆ సమయంలో మనుషులు గుంపుగా ఉంటే ప్రమాదం లేదని, అక్కడక్కడా ఇద్దరు ముగ్గురు వస్తుంటే దాడిచేస్తున్నాయనేది టిటిడి అధికారుల, అటవీశాఖ వర్గాల వాదన. రాత్రి 9గంటల వరకు నడకదారి భక్తులను వందమంది లెక్కన గుంపుగా భద్రత సిబ్బంది గట్టి బందోబస్తు నడుమ అనుమతించేలా నిర్ణయించారు.

కిరణ్ రాయల్ వ్యాపారాలన్నీ
చీకటి వ్యాపారాలే

శ్రీవారి సాక్షిగా కిరణ్‌రాయల్ జైలు తప్పదు :బాధితురాలు లక్ష్మీరెడ్డి

తిరుపతి హెల్త్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త ః జనసేన పార్టీ కిరణ్‌రాయల్ చీకటి వ్యాపారాల వెనుక జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్,నాదేండ్ల మనోహర్‌ల హస్తం ఉందని కిరణ్‌రాయల్ బాధితురాలు లక్ష్మీరెడ్డి కన్నీటి పర్వతమయ్యారు.తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాధితురాలు హైకోర్టు న్యాయవాది డాక్టర్ బాలతో కిరణ్‌రాయల్ బాధితురాలు లక్ష్మీరెడ్డి మాట్లాడారు.క్రిప్టో కరెన్సీ విషయంలో కిరణ్‌రాయల్ మీడియాను,నన్ను అడ్డంపెట్టుకుని పెద్ద ఎత్తున ఆర్థిక నేరాలకు పాల్పడ్డాడని ఆరోపించారు. సాక్ష్యాత్తు శ్రీ వెంకటేశ్వర స్వామిని సైతం నిలువున మోసం చేశాడని లక్ష్మీరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. కిరణ్‌రాయల్, తన అనుచరులతో కలిసి ఫ్లాన్ ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక నేరాలకు పాల్పడుతూ అమ్మాయిలను ట్రాప్‌లోకి దించుతూ వారినుంచి అందినకాడికి డబ్బులు, బంగారం, అన్ని విధాలుగా వారిని వాడుకుంటూ లగ్జరీ జీవితాన్ని గడుపుతున్న విషయాన్ని గుర్తు చేశారు. క్రియేటివ్ కింగ్ కిరణ్‌రాయల్‌కు పూర్తి స్థాయిలో జనసేన పార్టీ అండదండలు ఉన్నాయని, ఆ అండతోనే తనకు ఎటువంటి సంబంధంలేని జైపూర్, ఇతర కేసుల్లో ఇరికించి నన్ను నా కుటుంబాన్ని నానా రకాలుగా ఇబ్బందులు పెడుతూ మోసగించాడని విమర్శించారు. తనకు వైఎస్ఆర్‌సీపీ పార్టీ నేత భూమన అభినయ్‌రెడ్డితనకు అక్రమ సంబంధం ఉందని ఆరోపించడం దారుణమన్నారు. కిరణ్‌రాయల్ గతంలో అరెస్టు అయినపుడు మాజీ మంత్రి ఆర్కే రోజా బంధువులకు చెందిన ఒక మహిళ సాయంతో కిరణ్‌రాయుల్ భార్య రేణుక ద్వారా బయటకు వచ్చిన సంగతి అందరికి తెలిసిందేనన్నారు. తనకు డబ్బులు వచ్చేంత వరకు కిరణ్‌రాయల్‌ను వదిలే ప్రసక్తే లేదని, ఇందులో ఎలాంటి రాజకీయ జోక్యం లేదన్నారు. ఇంకో మహిళ కిరణ్‌రాయల్ చేతిలో మోసపోకూడదని ఆమె సూచించారు. డెప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వెంటనే స్పందించి నాకు న్యాయం చేస్తారని ఆశిస్తున్నానన్నారు. అనంతరం హైకోర్టు న్యాయవాది డాక్టర్ బాల మాట్లాడుతూ కిరణ్‌రాయల్ బాధితురాలు లక్ష్మీరెడ్డి సూపర్ ఉమెన్ అన్నారు. ఆమెకు ఎటువంటి మోసాలు చేయడం తెలియదని, ఇది కేవలం ఒక అమాయకరాలిని పలు కేసుల్లో ఇరికించి కిరణ్‌రాయల్ తన పబ్బం గడుపుకుంటూ వస్తుండే వాడన్నారు.

మద్యానికి డబ్బు ఇవ్వలేదని ..

హత్యకు గురైన మంగమ్మ

శాంతిపురం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త మద్యం తాగేందుకు డబ్బులు ఇవ్వలేదనే ఆగ్రహంతో కట్టుకున్న భార్యనే ఓ కసాయి భర్త కడతేర్చిన సంఘటన శాంతిపురం మండలం మాదనపల్లిలో చోటు చేసుకుంది. ఈసంఘటనకు సంబంధించి పోలీసులు, స్థానికుల కథనం మేరకు వివరాలిలా.. మాదనపల్లికి చెందిన మునస్వామి, మంగమ్మ భార్యభర్తలు.మంగమ్మ కస్తూరిబా గురుకుల పాఠశాలలో వంట మనిషిగా పనిచేస్తోంది. కాగా శుక్రవారం రాత్రి మునస్వామి మద్యం తాగేందుకు డబ్బులు ఇవ్వాలని భార్య మంగమ్మను అడిగాడు. అయితే ఆమె డబ్బు ఇవ్వకపోగా మునస్వామి పక్కనే ఉన్న ఇనుప రాడ్‌తో దాడి చేశాడు. దీంతో మంగమ్మకు తీవ్ర రక్తస్రావం జరిగింది. స్థానికులు గుర్తించి చికిత్స నిమిత్తం కుప్పం ఆస్పత్రికి తరలించగా మంగమ్మ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. కుప్పం సిఐ మల్లేష్ యాదవ్ సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కాగా మంగమ్మకు ముగ్గురు మంది సంతానం కలరు.

ఎ.కొత్తకోట పొలాల్లో పులి అడుగులు
-భయాందోళనలో రైతులు

పొలంలో కనిపించిన పులి అడుగు జాడలు

చౌడేపల్లి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త మండలంలోని పంచాయతీ కేంద్రం ఎ.కొత్తకోట పరిసరా ప్రాంతాల్లోని పొలాల్లో పులి అడుగు జాడలు కనిపించాయి. దీంతో ఆ ప్రాంత రైతులు భయాందోళనను వ్యక్తం చేస్తున్నారు. గ్రామానికి చెందిన హరి పొలం కొత్తకోట నుంచి బత్తలాపురంకు వెళ్ళే మార్గంలో వుంది. ఈనెల 14న రైతు పొలానికి నీరు పెట్టాడు. శనివారం ఉదయాన్నే పొలం వద్దకు వెళ్ళగా పొలంలో పులి అడుగు జాడలు ఉన్నట్లు గుర్తించాడు. వెంటనే గ్రామస్తులు, ఫారెస్టు అధికారులకు రైతులు సమాచారమిచ్చారు. గ్రామానికి సమీపంలోనే గుట్ట, అటవీ ప్రాంతముంది. ఆ ప్రాంతంలోనే పులి అడుగు జాడలు కనిపించడంతో అటుగా వెళ్ళాలంటేనే భయంగా వుందని రైతులంటున్నారు. సంబంధిత అధికారులు వారిలోని పులి గిలిని తొలగించాలని స్తానికులు కోరుతున్నారు.

కస్టడీలో కీలక వివరాలు !

-అసలు సూత్రదారులు తేల్చడంలో సిబిఐ నిమగ్నం

తిరుపతికార్పొరేషన్, ఫిబ్రవరి 15ప్రభాతవార్త: తిరుమల లడ్డూలకు కల్తీ నెయ్యి సరఫరా చేసిన కేసులో కస్టడీకి తీసుకున్న సిబిఐ సిట్ అధికారులు నిందితుల నుండి కీలక వివరాలు రాబట్టారు. అసలు నెయ్యి సరఫరాకు టెండర్లు దాఖలు చేయడం నుండి అనుమతించడం, ఆ తరువాత సామర్థ్యం లేకపోయినా నెయ్యిసరఫరా చేయించడం వంటి వాటి వెనుక సూత్రధారులు పేర్లు రాబట్టినట్లు తెలుస్తోంది. కల్తీనెయ్యి సంపరాకు సంబంధించికీలక వివరాలు రాబట్టినట్లు సమాచారం. బోలేబాబాడైరీ, ఏఆర్‌డైరీ, వైష్ణవిడైరీలకు సంబంధించి మరో పదిమందివరకు సిబ్బంది సిట్ అదుపులోనే ఉండటంతో కస్టీడీలో ఉన్న నలుగురు ఏఆర్ డైరీ యాజమాన్యం ఎండి రాజశేఖరన్‌తో బాటు సరఫరా దారులు ఉత్తరప్రదేశ్‌కు, ఉత్తరాఖండ్ రూర్కే బోలేబాబాడైరీకి చెందిన అప్పటి డైరెక్టర్లు విపిన్‌జైన్, షోమిల్‌జైన్, వైష్ణవీడైరీ (పెనుబాక) సిఇఒఅపూర్వవినయ్‌కాంత్‌చావ్డాలను రెండోరోజు శనివారం ఉదయం నుండి సాయంత్రం వరకు బందోబస్తు నడుమ వేర్వేరుగా ప్రశ్నించారు. ఆ డైరీలకు చెందిన మేనేజర్ల నుండి అధికారులు, ల్యాబ్ సిబ్బంది, ట్యాంకర్ల డ్రైవర్లు గదుల్లోనే పెట్టుకుని సిట్ అధికారులు సమాధానాలు రాబట్టడం విశేషం. అసలు సూత్రధారులు ఎవరనేది సోమవారం నాటికి తేల్చేపనిలో ఉన్నారు. 18వరకు ఆ నలుగురు సిబిఐ కస్టడీలో ఉంటారు. గత ధర్మకర్తలమండలిలో ఎవరు సహకరించారనేది కూడా సమాధానాలు రాబట్టారు.

అప్పుల వ్యవసాయం: తిప్పల అమ్మకాలు

పంట పొలంపై ఉంటే రూ.వేలు: చేతికొస్తే రూ.వందలు : వరి రైతు ఆందోళన

శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త పంటలు పండించుటకు అప్పులు చేస్తే ఓ ధర, చేయకుంటే మరో ధర' గత ఏడాది ఎంతో ఆశాజనకంగా ఉన్న వరి మద్దతు ధర ఈ ఏడాది పూర్తిగా పడిపోయింది. రైతులు పండించిన రకం ధాన్యం ధరలు రైతుల్ని నిరాశకు గురిచేస్తున్నాయి.దాంతో ఆరుగాలం కష్టించి పండించిన రైతులకు కన్నీళ్ళు,కష్టాలు, అప్పుల తిప్పలు తప్పటం లేదు. నెల రోజుల క్రితం వరకు బస్తా రూ.2100లకు కొంటే ఈ ఏడాది ప్రస్తుతం పంట చేతికొచ్చే సమయంలో రూ.1600లకు పడిపోయింది. నిత్యావసర సరకుల ధరలు మార్కెట్‌లో తగ్గుముఖం పట్టాయి, బియ్యం ధరలకు రెక్కలొస్తే వరి పంటకు మాత్రం ధరలు పలకటం లేదని వాపోతున్నారు.

జిల్లాలో ధాన్యాగారం-రైతుల ఆర్తనాదం!

తిరుపతి జిల్లాలోని తూర్పు మండలాలైన శ్రీకాళహస్తి,సత్యవేడు నియోజకవర్గాల్లోని గ్రామాలు అధికారుల లెక్కల్లో ధాన్యాగారాలుగా ప్రసిద్ధి చెందాయి.అయితే ఈ ప్రాంతాల్లోని రైతులు గత ఐదేళ్ళుగా మద్దతు ధరల కోసం పోరాటం సాగిస్తున్నారు. ఈ రెండు నియోజకవర్గాల్లో సుమారు 50వేల ఎకరాల్లో వరి పంటను పండిస్తారు. తెలుగుగంగ పథకం వచ్చిన తరువాత శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని తొట్టంబేడు మండలం, సత్యవేడులోని బుచ్చినాయుడుకం డ్రిగ, వరదయ్యపాళెం, సత్యవేడు మండలాల్లో వరిపంటను రెండు కార్లు పండించే వారు. పిచ్చాటూరు,నాగలాపురం మండలాల్లో ఆరణియార్ ప్రాజెక్టు రైతుల పంటలకు ప్రాణంగా ఉన్నాయి. ఇక్కడ రైతులు ప్రస్తుతం రబీ,ముందస్తు ఖరీఫ్ సీజన్‌లో పండిస్తు న్నారు.వారి పంట పొలాల్లో ఉన్నపుడు ఆకాశానికి వెళ్ళి రైతుల్ని ఆశల పల్లకిల్లో పయనింపజేసే ధరలు కోతల సమయానికి ఉండటం లేదు. గతంలో రైతులు బిపిటి 5204 సోనా మసూర వరికి ఇక్కడ అనుకూల వాతావరణం లేకున్నా పోలోమని పండించారు. ఈ వరికి ఇక్కడ వాతావరణం సరిపోక రక రకాల తెగుళ్ళతో సతమతమయ్యారు. పంటకు తెగులు ఆశించిందనగానే రైతులు దుకాణం దారుల సూచనల మేరకు అన్ని రకాల మందులి న్నవాడారు పంట పెట్టుబడికన్నా అధికంగా తెగుళ్ళ నివారణకు వెచ్చించారు.ఈ ఏడాది రబీసీజన్‌లో స్వల్పకాలిక వంగడం ఎడిటి 37 (బుడొడ్లు) పోలోమని పండించారు. గిట్టుబాటు కాని ధరలతో రైతులు తిప్పలు పడి పండిస్తే గిట్టుబాటు ధర లేక తల్లడిల్లుతున్నారు.గత ఏడాది ఈ రకం వరి ధాన్యం బస్తా రూ.2100 నుంచి వెయ్యి ఆరువందల రూపాయలు పలికింది. తీరా పంట చేతికొచ్చే సమయానికి గిట్టుబాటు ధరల్లేదు. ఇళ్ళలో నిల్వ చేసుకునే అవకాశం లేదు.దాంతో కల్లాల్లోనే నిల్వ ఉంచారు. ఆర్‌బికే కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు ప్రతిపాదన ప్రహసనంగా మారింది. దాంతో పెట్టుబడులు కూడా రావనే అసంతృప్తి చోటు చేసుకుంది. ఇలా అయితే వ్యవసాయం ఏం చేయాలనే సందిగ్ధంలో రైతులు తల్లడిల్లుతున్నారు.

దళారుల తూకాల మోసం:

ఓ వైపు రైతులు గిట్టుబాటు ధరలు లేక తల్లడిల్లుతుంటే మరో వైపు దళారుల మోసాలు షరా మామూలే అన్నట్లు మారింది. దళారుల త్రాసులు, తూకపు రాళ్ళు కొనుగోళ్ళలో ఒక రకంగాను అమ్మకాల్లో మరో రకంగా ఉంటున్నాయి. వ్యాపారులు కొనుగోలు చేసే రాళ్ళ బరువు మామూలు తూకం కన్నా బస్తాకు ఐదు కిలోల వరకు అధికంగా తీసుకుంటున్నారని వాపోతున్నారు. ఇది కాక ఆరహవాసి, తరుగు అంటూ మరో మూడు కిలోలు మినహాయిస్తున్నారు.

షార్, షార్ కాలనీలలో
స్వచ్ఛత పక్వాడా

అంతరిక్ష కేంద్రం ప్రధానగేటు వద్ద స్వచ్ఛత కార్యక్రమంలో పాల్గొన్న షార్ అధికారులు, షార్‌లో చెత్తను ఏరివేస్తున్న డైరెక్టర్ రాజరాజన్

శ్రీహరికోట (తడ), ఫిబ్రవరి 15 ప్రభాతవార్త శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రంతో పాటు సూళ్ళూరుపేటలో ఉన్న మూడు షార్ కాలనీలలో శనివారం స్వచ్ఛత పక్వాడా కార్యక్రమంలో ప్రజలను చైతన్యం కలిగించడానికి విస్తృత ప్రచారం చేపట్టారు. ఇందులో భాగంగా షార్ అధికారులు కూడా పాల్గొని పరిశుభ్రత ప్రతి ఒక్కరు పాటించాలని, చెత్తాచెదారం రోడ్లపై వేయకుండా నిబంధనలు పాటించాలని ప్రజలను చైతన్యపరిచారు. ఈ నెల 1 నుంచి 15వ తేదీ వరకు ఈ కార్యక్రమాలు అమలు చేసినట్లు షార్ అధికారులు తెలిపారు. ప్లాస్టిక్ రహిత సమాజాన్ని దృష్టిలో పెట్టుకుని అధికారులు, శాస్త్రవేత్తలు, వారి కుటుంబ సభ్యులు, సిఐఎస్ఎఫ్ దళాలు, పలువురు పాఠశాలల పిల్లలు ఈ కార్యక్రమం నిర్వహించారు. షార్‌తో పాటు కాలనీలలో ఇల్లిల్లూ తిరిగి ప్రచారం చేశారు. శ్రీహరికోటలో డైరెక్టర్ ఆర్కుగం రాజరాజన్, కంట్రోలర్ ఎం.శ్రీనివాసులురెడ్డిలు ఎస్ఆర్‌సి క్లబ్ ఆధ్వర్యంలో గేట్-1 వద్ద కార్యక్రమంలో పాల్గొన్నారు. సూళ్ళూరుపేటలోని పులికాట్ నగర్‌లో ఎస్ఎంపిసి జిఎం వి.కుతివాసన్ ఆధ్వర్యంలో కార్యక్రమం జరగ్గా, పునర్వాస్ క్లబ్ వారు అక్కడి ఓపెన్ ఎయిర్ ఆడిటోరియం నుంచి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పినాకిని నగర్‌లో ఎస్ఓఎస్ఇ సిజిఎం ఆధ్వర్యాన పరివార్ క్లబ్ వారు పాత ఎంపి హాలు నుంచి కార్యక్రమం చేపట్టారు. స్వర్ణముఖి నగర్‌లో ఎల్ఎస్ఎస్ఎఫ్ డిప్యూటీ డైరెక్టర్ ఎస్.ముత్తుచెలియన్ ఆధ్వర్యాన అక్కడి ఐఆర్‌సి క్లబ్ వారు చిల్డ్రన్స్ ఎంట్రెన్స్ గేటు నుంచి కార్యక్రమం చేపట్టారు.

మార్చి 8న జాతీయ లోక్ అదాలత్
జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎంఎస్ భారతి

పరిశుభ్రతను పాటిద్దాం... అందరికీ ఆదర్శమవుదాం... కలెక్టర్

రెవెన్యూ లీలలు
- విచారించకుండానే ఫ్యామిలీ సర్టిఫికేట్ జారీ
- 12 మందికి చెందాల్సిన భూమి ఒక్కరి స్వాధీనం

4లో

చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

తవణంపల్లెలో స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్

తవణంపల్లె, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త: మండల కేంద్రం తవణంపల్లెలో మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమంను నిర్వహించారు. తహశీల్దార్ సుధాకర్, ఎంఈఓలు హేమలత, త్యాతరాజులురెడ్డిల ఆధ్వర్యంలో స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో ఈకార్యక్రమాన్ని నిర్వహించారు ఈమేరకు పాఠశాల ఆవరణలో చెత్తా చెదారంను తొలగించారు. అలాగే పరిసరాల పరిశుభ్రత, మరుగుదొడ్లు శుభ్రత వంటి వాటిపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం దేవరాజులురెడ్డి, సీఆర్పీలు గోపూజ,చిట్టిబాబు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

అరగొండలో స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ ర్యాలీ, మానవహారం

మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ అరగొండలో మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమంను పెద్దఎత్తున నిర్వహించారు. ఈసందర్భంగా సర్పంచ్ మల్లుదొరై ప్రశాంతకుమార్, కార్యదర్శి మురుగేశన్‌ల ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ సిబ్బంది, పారిశుద్య కార్మికులు, వార్డు సభ్యులు, వైద్యసిబ్బంది, సచివాలయ సిబ్బందితో అవగాహన ర్యాలీ, మానవహారం నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు పైమాఘం రఘు తదితరులు పాల్గొన్నారు.

పిల్లల్లో అభ్యసన సామర్థ్యాలను మెరుగుపరచాలి

తవణంపల్లె ఫిబ్రవరి 15 ప్రభాతవార్త: మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా పిల్లల్లో అభ్యసన సామర్థ్యాలను మెరుగుపరచాలని ఎంఈఓ త్యాగరాజులురెడ్డి అన్నారు.శనివారం ఇటీవల మండలంలో కొత్తగా ఏర్పడిన పాఠశాల సముదాయాల్లో తవణంపల్లె, అరగొండ, తొడతర నందు సీఆర్‌సీ సమావేశాలను నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పిల్లల్లో అభ్యసన సామర్థ్యాలను పెంపొందించేందుకు ఉపాధ్యాయులు ప్రణాళికా బద్ధంగా కృషి చేయాలన్నారు.అలాగే పాఠశాలలో విద్యాప్రమాణాల పెంపు, ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల నమోదు, బడి బయట పిల్లలు వంటి అంశాలపై ఉపాధ్యాయులకు ప్రత్యక్ష ప్రసారం ద్వారా వివరించారు.రీసోర్స్ పర్సన్‌లు, సీఆర్పీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

స్టెమి చికిత్సతో గుండెపోటు నుండి రక్షణ

కాణిపాకం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త: స్టెమి చికిత్సతో గుండెపోటు నివారణ ద్వారా మరణాల సంఖ్యను తగ్గించవచ్చునని పీ.కొత్తకోట పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ కుమార్‌రాజా, డాక్టర్ వెంకటేవ్వరరావులు అన్నారు. శనివారం కాణిపాకం పీహెచ్‌సీలో వైద్యులు డాక్టర్ స్వాతి సింధూరి, డాక్టర్ రాజేశ్వరిల ఆధ్వర్యంలో గుండె పోటు చికిత్సలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ కరపత్రాలను, గోడపత్రికలను ఆవిష్కరించి పంపిణీ చేశారు. వైద్యాధికారులు మాట్లాడుతూ ఆధునిక జీవన శైలి కారణంగా పెరుగుతున్న మరణాలకు గుండెపోటు కారణమవుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ గుండె పోటుపై అవగాహన కలిగి వుండాలన్నారు.ఎడమభుజం లాగడం, చాతిలో నొప్పి, సృహ కోల్పోవడం, గుండె దడ తదితర లక్షణాలు కన్పిస్తే గుండెపోటుగా భావించి వెంటనే అప్రమత్తమై గంటలోపు వైద్యులను సంప్రదించాలని సూచించారు. అన్ని పీహెచ్‌సీల్లో గుండె పోటుకు సుమారు 50 వేల రూపాయలు విలువగల టనెక్ట్ ప్లస్ సూది మందును ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో పీహెచ్‌సీ ఆరోగ్య విస్తరణాధికారి వి.శివయ్య, పీహెచ్ఎన్ వేదవతి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

చిత్తూరు, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త: ప్రజా సమస్యలను తెలుసుకుని అక్కడికక్కడే పరిష్కరిం చాలనే లక్ష్యంతో ఇకపై ప్రతి శనివారం ఫిర్యాదుల స్వీకరణ దినంను నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు పేర్కొన్నారు. లక్ష్మీనగర్ కాలనీ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో శనివా రం ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు ప్రజా దర్బార్ కార్యక్ర మానికి శ్రీకారం చుట్టారు. సమస్యలపై వచ్చిన ప్రజల నుండి అందిన వినతులను ఎమ్మెల్యే స్వీకరించి వాటిని పరిశీలించి సత్వరం పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మేయర్ అముద, అసిస్టెంట్ కమీషనర్ ప్రసాద్, తహసిల్దార్లు చంద్రశేఖర్‌రెడ్డి, జయంతి, లోకేశ్వరీ, ఎంపిడిఓలు శివరాజ్, శ్రీనివాసులు, ఎంఇ వెంకటరామిరెడ్డి, ఎంహెచ్ఓ డాక్టర్ లోకేష్, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

క్లీన్ కుప్పంపై ప్రజల సహకారం మరువలేనిది

కుప్పం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త కుప్పం మున్సిపాలిటీ పరిధిలో పారిశుద్ధ్యం విషయంగా ప్రజల సహకారం మరువలేనిదని మరింతగా ప్రజలకు పారిశుద్ధ్యంపై చైతన్యం కల్పిస్తామని మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరావు పేర్కొన్నారు. సిఎం చంద్రబాబునాయుడు స్ఫూర్తితో ప్రతినెలా మూడో శనివారం మున్సిపాలిటీలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమం చేపడుతున్నట్లు చెప్పారు. పారిశుద్ధ్యం విషయంగా కుప్పం ప్రజలు మరింత సహకరించేలా తగు చర్యలు తీసుకుంటామన్నారు. మున్సిపల్ అధికారులు కూడా ఇందుకు తమవంతు కృషి చేయాలని ఆదేశించారు.

కర్ణాటక మద్యం తరలిస్తున్న ముగ్గురు అరెస్ట్

గుడుపల్లె, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

కర్ణాటక రాష్ట్రం బిసానత్తం మద్యం షాపులనుంచి అక్రమంగా 27వేల రూపాయల విలువ చేసే కర్ణాటక మద్యాన్ని అక్రమంగా తరలిస్తున్న ముగ్గర్ని అరెస్ట్ చేసినట్లు ఎస్సై శ్రీనివాసులు తెలిపారు. గుడుపల్లె మండలం కనమనపల్లికి చెందిన సూర్యప్రకాష్ (27), రాజశేఖర్ (30), సత్యవేలు (29)లనుంచి మద్యం, రెండు టువీలర్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కాగా పట్టుబడిన ముగ్గురు నిందితులపై ఇదివరకే పలు కేసులు నమోదైఉన్నట్లు చెప్పారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలి

కుప్పంరూరల్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ప్రజలు తమవంతుగా భాగస్వాములు కావాలని మున్సిపల్ ఫ్లోర్ లీడర్ జిమ్‌దాము కోరారు. శనివారం స్థానిక 19వవార్డులో ఆయన చీపురు పట్టి పారిశుద్ధ్య పనులు చేపట్టారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో మైనార్టీ సెల్ అధ్యక్షుడు జాకీర్, నేతలు జయరాంనాయుడు, బాలాజీ, చంద్ర, రాధా, జబీర్, ఉమాపతి, కిరణ్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీసుబ్రమణ్యస్వామి ఆలయాన్ని అభివృద్ధి చేయండి సారూ !!

కుప్పంరూరల్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త మండలంలోని నూలుకుంట అటవీ ప్రాంతంలో వెలసిన శ్రీ సుబ్రమణ్యస్వామి ఆలయాన్ని దేవదాయ శాఖ అధికారులు అభివృద్ధి చేయాలని ఆ ప్రాంత ప్రజలు కోరుతున్నారు. సుమారు ఇరవై గ్రామాల ప్రజలకు శ్రీ సుబ్రమణ్యస్వామిని ఇలవేల్పుగా కొలుస్తున్నామని పేర్కొన్నారు. దాదాపు తొంభై ఏళ్ల కాలంగా స్వామివారికి నిత్య పూజలు చేయడం జరుగుతోందన్నారు. ఏటా ఆడికృతిక ఉత్సవాల సందర్భంగా వేలాది మంది భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుంటారన్నారు. స్వామివారి ఆలయాన్ని మరి ంత అభివృద్ధి చేయాలని ఇదివరకే దేవదాయ శాఖాధికారులకు పలుమార్లు కోరడం జరిగిందన్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు, దేవదాయ శాఖాధికారులు స్పందించి తమ ఆలయాన్ని అభివృద్ధి చేయాలని వారు కోరారు.

అంబేద్కర్ స్మృతివనం ఏర్పాటుకై కడ పి.డి.కి వినతి

కుప్పం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

కుప్పంలో రాజ్యాంగ నిర్మాత డా॥ బిఆర్ అంబేద్కర్ స్మృతివనం ఏర్పాటుకై ఐదు ఎకరాల భూమిని ప్రభుత్వం కేటాయించాలని కోరుతూ నియోజకవర్గ దళిత నేతలు శనివారం కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్‌కు వినతిపత్రం అందించారు. కుప్పంలో ప్రస్తుతం ఉన్న అంబేద్కర్ భవన్ భూమికి అదనంగా మరో యాభై సెంట్ల భూమి కేటాయించాలని కోరారు. అలాగే అంబేద్కర్ భవన్‌ను జిప్లస్ టు విధానంలో నిర ్మించేలా చూడాలని, అలాగే అంబేద్కర్ స్టడీ సర్కిల్ ఏర్పాటుతో పాటు ఇరవై అడుగుల ఎత్తుగల డా॥ అంబేద్కర్ విగ్రహంకు ఏర్పాటుచేయాలని కోరారు. సిఎం చంద్రబాబునాయుడుచే అంబేద్కర్ భవన్‌కు శంకుస్థాపన చేయించడంతో పాటు శాంతిపురంలో ప్రారంభానికి నోచుకోని అంబేద్కర్ విగ్రహంను ఆవిష్కరించేలా చూడాలని వారు కోరారు. కార్యక్రమంలో నేతలు రాజ్‌కుమార్, డా॥ వెంకటేష్, కన్నన్, కందస్వామి, సుబ్బు, మురుగేష్ తదితరులు పాల్గొన్నారు

జెఇఇ మెయిన్స్‌లో జాహ్నవి విశేష ప్రతిభ

కుప్పం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త ఇటీవల ఎన్‌టిఎ ప్రకటించిన జెఇఇ మెయిన్స్ పరీక్షా ఫలితాల్లో కుప్పం మున్సిపాలిటీ కమతమూరుకు చెందిన విద్యార్థిని వికె బాలసుబ్రమణ్యం కుమార్తె వికె జాహ్నవి విశేష ప్రతిభ కనబరచింది. మెయిన్స్‌లో 82 పర్సంటైల్ మార్కులు సాధించి ఉత్తీర్ణత పొందింది. కాగా జాహ్నవి కుప్పం పబ్లిక్‌స్కూల్‌లో ఎల్‌కెజి నుంచి పదవ తరగతి దాకా చదివింది. ప్రస్తుతం జెఇఇ మెయిన్స్‌లో సత్తా చాటడం పట్ల కెపిఎస్ ఛైర్‌పర్సన్ శాంత నాగరాజ్, హెచ్ఎం దమయంతి, ఉపాధ్యాయులు జాహ్నవిని అభినందించారు.

శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్లు పంపిణీ

కుప్పం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

కుప్పం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ (కడ), హైదరాబాద్‌కు చెందిన అలీప్ సంస్థ అధ్వర్యంలో కుప్పంలో ఐదు రోజుల పాటు మహిళా ఔత్సాహిక పారిశ్రామివేత్తలకు శిక్షణ తరగతులు నిర్వహించిన విషయం విదితమే. పరిశ్రమల ఏర్పాటు, ప్రభుత్వాల సహకారం,ఉత్పత్తి, మార్కెటింగ్ తదితర అంశాలపై మహిళలకు శిక్షణ ఇచ్చారు. శనివారం కడ కార్యాలయంలో శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్, ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, టిటిడి బోర్డు సభ్యుడు వైద్యం శాంతారాం తదితరులు సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో నేతలు రాజ్‌కుమార్, డా॥ వెంకటేష్, కన్నన్, సుబ్బు, మహిళా నేతలు అనసూయ, భాగ్యలక్ష్మి త్రిలోక్,సుగుణమ్మ, శారదమ్మ, స్వాతి రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు

నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

కుప్పంరూరల్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త సాయిమాతా సేవా ట్రస్ట్, జిల్లా అంధత్వ నివారణ సంస్థ, బెంగళూరు శంకర కంటి ఆస్పత్రి వారిచే ఆదివారం కుప్పం బాలుర హైస్కూల్‌లో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు డిఎన్ జగదీష్‌బాబు తెలిపారు. కంటి జబ్బులతో బాధపడే వారుఈశిబిరంకు హాజరుకావచ్చన్నారు. వివరాలకు 9391833999నెంబరును సంప్రదించాలని కోరారు.

అక్రమంగా నిల్వ వుంచిన ఇసుక డంప్ సీజ్

పాలసముద్రం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త: పాలసముద్రం మండలం శ్రీకావేరిరాజపురం గ్రామ పరిధిలోని వ్యవసాయ పొలాల్లో అధికార పార్టీకి చెందిన ఓ వ్యక్తి నిల్వ వుంచిన ఇసుక భారీ డంప్‌ను శనివారం రెవెన్యూ, పోలీసు అధికారులు సీజ్ చేశారు. అధికార పార్టీకి చెందిన ఓ నాయకుడికి సంబంధించి ఇసుక అక్రమ నిల్వ శ్రీకావేరిరాజుపరం గ్రామ వ్యవసాయ పొలాల్లో వుందని రెవెన్యూ అధికారులకు సమాచారం అందింది. ఈ మేరకు ఎస్ఐ చిన్నప్పరెడ్డి, విఆర్ఓ తంగరాజులు ఇసుక డంప్ నిల్వ వున్న ప్రాంతంకు వెళ్ళి పరిశీలించారు. ఇసుక డంప్ వద్ద 15 నుండి 20 ట్రాక్టర్ల ఇసుక నిల్వ వున్నట్లు గుర్తించిన ఎస్ఐ చిన్నప్పరెడ్డి ఇసుక డంప్‌ను సీజ్ చేసి రెవెన్యూ అధికారులకు అప్పగించారు.

పరిశుభ్రతతోనే ఆరోగ్య సమాజ ఆవిష్కరణ

చిత్తూరు, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త: పరిశుభ్రతతోనే ఆరోగ్య సమాజ ఆవిష్కరణ సాధ్యమవుతుందని డిఆర్‌డిఎ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీదేవి అన్నారు. స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా శనివారం డిఆర్‌డిఎ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీదేవి ఆధ్వర్యంలో డిఆర్‌డిఎ కార్యాలయం, జిల్లా సమాఖ్య ప్రాంగణంలో డిఆర్‌డిఎ అధికారులు, సిబ్బంది శ్రమదానం నిర్వహించి పరిసరాలను పరిశుభ్రం చేశారు. స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని డిఆర్‌డిఎ పిడి శ్రీదేవి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పక్కాగా రోడ్డు భద్రతా నియమాలు

- ఎంపీ దగ్గుమళ్ళ, ఎమ్మెల్యేలు గురజాల, డాక్టర్ కలికిరి మురళీమోహన్‌లు పిలుపు

చిత్తూరు, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త: ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతా నియమాలను పక్కాగా పాటించి ప్రాణాలను సంరక్షించుకోవాలని ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు, పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్‌లు పేర్కొన్నారు. మురకంబట్టులోని ఎస్వీసెట్ కళాశాలలో శనివారం రోడ్డు భద్రతా మాసోత్సవాల ముగింపు సమావేశానికి ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యేలు జగన్మోహన్‌నాయుడు, మురళీమోహన్‌లు ముఖ్య అతిథులుగా హాజరై యువతకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ మానవ తప్పిదాలతో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, దీనిని దృష్టిలో వుంచుకుని ప్రభుత్వం రోడ్డు భద్రత వారోత్సవాలకు శ్రీకారం చుట్టి రోడ్ సేఫ్టీపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో చుడా చైర్‌పర్సన్ కఠారి హేమలత, జిల్లా రవాణా శాఖ అధికారి నిరంజన్‌రెడ్డి, ఎస్వీసెట్ కళాశాల ప్రిన్సిపల్, విద్యార్థులు పాల్గొన్నారు.

పరిశుభ్రతతోనే ఆరోగ్యకరమైన సమాజం

కాణిపాకం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త: పరిశుభ్రతతోనే ఆరోగ్యకరమైన సమాజం నిర్మించవచ్చుని పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్ అన్నారు. శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానంలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో పంచాయతీ పారిశుద్య కార్మికులు, గ్రామస్థులు యువతతో కలసి పురవీదుల్లో ఈపురు చేతబట్టి చెత్త కార్యక్రమం నిర్వహించారు. అలాగే దేవస్థానం ప్రాంగణంలో ఆలయ అధికారులు, సిబ్బందితో కలసి మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. స్వచ్ఛత అందరి బాధ్యత అని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ పెంచల కిషోర్, ఈఈ వెంకట నారాయణ, ఏఈఓలు ధనుంజయ, హరిమాధవరెడ్డి,ప్రసాద్, సూపరెండెంట్ కోదండపాణి, ఐరాల మండల టీడీపీ అధ్యక్షుడు గిరిధర్ బాబు, కాణిపాకం ఆలయ మాజీ ఛైర్మన్ మణినాయుడు, మాజీ సర్పంచ్ మధుసూదన్‌రావు, నాయకులు మోహన్‌నాయుడు, ఈఓపీఆర్డీ కుసుమకుమారి, ఆలయ సిబ్బంది పంచాయతీ పారిశుద్య కార్మికులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

సీఎం చంద్రబాబును కలసిన ఎస్టీసెల్ అధ్యక్షుడు

రామకుప్పం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు కృష్ణనాయక్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా శనివారం గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ 286వ జయంతి ఉత్సవాల్లో

నాటు సారా స్థావరాలపై దాడులు

వెదురుకుప్పం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త : నాటు సారా తయారీ స్థావరాలపై దాడులు చేసినట్లు ఎస్ఐ వెంకటసుబ్బయ్య శనివారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ తమకు వచ్చిన సమాచారం మేరకు మండలంలోని యనమలమంద గ్రామంలోని అటవీ ప్రాంతంలో నాటు సారా తయారు చేస్తున్నారని తెలిసిందన్నారు. ఆ మేరకు సిబ్బందితో దాడులు నిర్వహించగా అటవీ ప్రాంతంలో నాటు సారా తయారు చేయడంకు అవసరమైన ఊట లభ్యమైందని చెప్పారు. సుమారు రెండు వందల లీటర్ల నాటు సారా ఊటను ధ్వంసం చేశామని చెప్పారు. అలాగే గ్రామస్థులతో మాట్లాడుతూ నాటు సారా తయారు చేయడం నేరమని, సేవించడం వల్ల ఆరోగ్య సమస్యలు వివరించారు. నాటు సారా తయారు చేసిన, విక్రయించిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

పరిసరాల పరిశుభ్రతతో రోగాలు దూరం : ఎంపిడివో

వెదురుకుప్పం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త : పరిసరాల పరిశుభ్రత, పచ్చదనంతో రోగాలు దూరం చేయ వచ్చని ఎంపిడివో అమర్నాథ్ పేర్కొన్నారు. మండలంలోని పెరుమాళ్ళపల్లె సచివాలయం పరిధిలో శని వారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా సచివాలయం పరిధిలో పూల మొక్కలు నాటడం తో పాటు ప్రాథమిక పాఠశాల ఆవరణం పరిసరాలను శుభ్రం చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి మూడవ శనివారం ఇండ్లు, పాఠశాలలు,దుకాణాలు, ప్రభుత్వ కార్యాలయాలు పరిసరాలు శుభ్రం చేసే కార్యక్రమం చేపట్టిందన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు బండి శశిఆనందరెడ్డి,నక్కబాబు,ఇవోపిఆర్‌డిపురుషోత్తం,పంచాయితీ కార్యదర్శి ధనలక్ష్మీ,స్థానికులు పాల్గొన్నారు.

వేసవిని సంవర్ధవంతంగా ఎదుర్కోవాలి

-సర్వసభ్య సమావేశంలో ప్రజాప్రతినిధులు

చౌడేపల్లి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

రానున్న వేసవిని సంవర్ధవంతంగా ఎదుర్కోవాలని జడ్పీటీసీ నడింపల్లి దామోధర్‌రాజు, ఎంపిపి గాజుల రామ్మూర్తిలన్నారు. శనివారం స్థానిక పరిపాలనా భవనంలో మండల సర్వసభ్య సమావేశం జరిగింది. గ్రామీణ ప్రాంత ప్రజలకు అధికారులు అందు బాటులో వుండి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ముఖ్యంగా మంచినీరు, విద్యుత్ సమస్య లపై సత్వరమే పరిష్కార మార్గాలను అన్వేషించాలన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ మందించే సంక్షేమ ఫలాలను అర్హులందరికీ పంపిణీ చేయాలన్నారు. అనంతరం ఆయా శాఖాధికారులు తమ పనితీరును సభలో వివరించారు. కాగా ఎంపిటీసీ సభ్యులు 6గురు మాత్రమే సమావేశానికి హాజరయ్యారు. అనంతరం వెంగళపల్లి ఎంపిటీసీ లక్ష్మీనరసయ్యను పిలిపించడంతో సర్వసభ్య సమావేశం గంట ఆలస్యంగా ప్రారంభమయ్యింది. ఎంపిడిఓ లీలామాధవి, ఉపాధ్యక్షులు నరసింహులు యాదవ్, సుధాకర్‌రెడ్డి, సర్పంచుల సంఘ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, ఇఓఆర్డీ కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

చెట్లు నాటాం నీరయినా పోయండి : జడ్పీటీసీ

నూతనంగా నిర్మితమైన మండల పరిషత్ పరిపాలనా భవనం సముదాయంలో చెట్లన్నీ ఎండకు ఎండిపోతున్నాయ్...కనీసం నీళ్ళయినా పోసి బతికించండని జడ్పీటీసీ దామోధర్‌రాజు ఎంపిడిఓ లీలామాధవిని కోరారు. సంరక్షణా బాధ్యతను అధికారులు పట్టించుకోలేదన్నారు. అంతే కాకుండా సర్వసభ్య సమావేశానికి తనతోపాటు సర్పంచులు, ఎంపిటీసీ సభ్యులకు పంపిన ఆహ్వాన పత్రాలకు కనీసం చుట్టూ కవరయినా వేయకుండా పంపించడం బాధాకరంగా వుందన్నారు.

స్వచ్ఛ ఆంధ్రతోనే స్వర్ణాంధ్ర సాధ్యం

చౌడేపల్లి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

స్వచ్ఛ ఆంధ్రతోనే స్వర్ణాంధ్ర సాధ్యమవుతుందని పలు వురన్నారు. శనివారం స్థానిక మండల పరిపాలనా భవన సముదాయంలో స్వచ్ఛఆంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యాలయం చుట్టూ వున్న పిచ్చి మొక్కలను తొలగించి, పారిశుద్ధ్య చర్యలు చేపట్టారు. అదే విధంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు స్వచ్ఛదివస్‌ను నిర్వహించారు. జడ్పీటీసీ నడింపల్లి దామోధర్‌రాజు, ఎంపిపి గాజుల రామ్మూర్తి, ఎంపిడిఓ లీలామాధవి, ఇఓఆర్డీ కృష్ణవేణి, ఆర్‌డబ్ల్యుఎస్ చందన, ఉపాధ్యక్షులు నరసింహులు యాదవ్, సుధాకర్‌రెడ్డి, సర్పంచుల సంఘ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, ప్రిన్సిపాల్ జయప్రకాష్, ఎన్ఎస్ఎస్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సాధనకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

- ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం - పిఇఎస్ నర్సింగ్ విద్యార్థినులచే ర్యాలీ !!

కుప్పం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర ఉద్యమంలో భాగంగా ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సాధనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం కోరారు. శనివారం పిఇఎస్ వైద్య కళాశాల వద్ద స్వచ్ఛాంధ్ర కార్యక్రమం, ప్లాస్టిక్ నివారణపై నర్సింగ్ విద్యార్థినులు, వైద్య సిబ్బంది భారీ ర్యాలీ చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాలతో ప్రతి నెలా మూడో శనివారం స్వచ్ఛాంధ్ర కార్యక్రమంను చేపట్టాలని పిలుపునిచ్చారు. పారిశుద్ధ్య పనుల్లో భాగంగా ప్రజలు ఇళ్ల పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని, గ్రామాల్లో ఎక్కడ పడితే అక్కడ చెత్తవెదారాలు పడేయరాదని సూచించారు. అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు, వ్యర్థాల నిర్వహణ, దోమల నివారణకు చర్యలు వంటి పనులు స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో చేపట్టాలని సూచించారు. కార్యక్రమాల్లో పిఇఎస్ వైద్య కళాశాల మెడికల్ సూపరింటిండెంట్ డా॥ సుబ్రమణ్య, టిటిడి బోర్డు సభ్యుడు వైద్యం శాంతారాం, నియోజకవర్గ యువత అధ్యక్షుడు వెంకటేష్, స్థానిక నేతలు పాల్గొన్నారు.

13లక్షలతో అంబేద్కర్ భవన్‌కు ప్రహరీ నిర్మాణం

కుప్పం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాలతో కుప్పంలోని అంబేద్కర్ భవన్‌కు చిత్తూరు ఎంపి దగ్గుమళ్ల ప్రసాదరావు 13లక్షల ఎంపి ల్యాడ్స్ నిధులు కేటాయించారు. ఈ నిధులతో శనివారం అంబేద్కర్ భవన్ చుట్టూ ప్రహరీగోడ నిర్మాణ పనులకు దళిత నాయకులు భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. త్వరలోనే ప్రహరీగోడ నిర్మాణ పనులు పూర్తవుతాయని వారు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ టిడిపి అధ్యక్షుడు రాజ్‌కుమార్, కుప్పం తెదేపా విస్తరణ కమిటీ సభ్యుడు కన్నన్, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు సుబ్బు, నేతలు ఎల్లప్ప, కందస్వామి, స్పందన్, మురుగేష్, గణేష్, సికె సుబ్రమణ్యం, సికె విజయ్ తదితరులు పాల్గొన్నారు.

17న శ్రీవీరాంజనేయస్వామి ఆలయ పునర్నిర్మాణానికి శంకుస్థాపన

కాణిపాకం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త: ప్రముఖ పుణ్యక్షేమైన కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీవీరాంజనేయస్వామి ఆలయ పునర్నిర్మాణానికి ఈనెల 17న శంకుసాపన చేయనున్నట్లు ఆలయ ఈఓ కె

తమిళ తంబిలకు శివరాత్రి ఆహ్వానాలు

శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఈ నెల 21నుంచి ప్రారంభమయ్యే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు పొరుగున ఉన్న తమిళనాడు నాయకులను శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి స్వతహాగా ఆహ్వానిస్తున్నారు. ఆలయ ఇఓ టి.బాపిరెడ్డితో పాటు శాసనసభ్యుడు కలసి ఆహ్వానిస్తున్నారు. శనివారం తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్‌కు స్వాగతం పలికారు.ఆయనకు ఆహ్వాన పత్రికలతో పాటు స్వామి అమ్మవార్ల ప్రసాదాలు,వేదపండితులతో ఆశీర్వచనాలు అందిస్తున్నారు. అలాగే వైద్యరంగంలో తమదంటూ శైలిలో సేవలందిస్తున్న అపోలో వ్యవస్థాపక చైర్మెన్ ప్రతాప్ సి రెడ్డిని కలసి ఆహ్వానించారు. కాగా మరో నాయకుడు దయానిధి మారన్‌ను కలసి ఆహ్వానించారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి తమిళనాడు, కర్నాటకల,మహారాష్ట్ర, తెలంగాణ నుంచి విశేష సంఖ్యలో భక్తులు హాజరౌతున్నారు. ఓ వైపు ఎంఎల్‌ఏ సుధీర్‌రెడ్డి, మరో వైపు ఇఓ బాపిరెడ్డి, ఇంకొక వైపు డెప్యూటీ ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డిలు అతిథులకు స్వాగతం పలుకుతున్నారు.

స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్రప్రదేశ్ తీర్చిదిద్దడమే లక్ష్యం

నింద్ర,ఫిబ్రవరి 15 ప్రభాతవార్త : స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్రప్రసాద్ తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా పంచాయితీ అధికారి కె.సుధాకర్ తెలిపారు.శనివారం మండలంలోని శ్రీరామాపురం గ్రామపంచాయితీ స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో దృశ్య పరిశుభ్రత కార్యక్రమం ఒక్కరోజులోనే ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 8గంటల వరకు వంద శాతం పారిశుద్య పనులు పూర్తి చేయడమే లక్ష్యంగా గ్రామ సర్పంచ్ జి.జయమ్మ అధ్యక్షతన నిర్వహించినారు.మండలంలోని అన్ని గ్రామపంచాయితీకి చెందిన గ్రీన్ అంబాసిడర్‌లు,మండలంలోని అధికారులుతో పాల్గొనిప్రతిజ్ఞ చేయడం,అలాగే క్లాప్‌మిత్ర కలిసి పారిశుద్య కార్యక్రమాలు చేపట్టి గ్రామంలోని ప్రతి ఇంటికి పారిశుద్యపనులు చేయడం జరిగింది.ఈసందర్భంగా గ్రామంలోని పేడదిబ్బలు తీసివేయడం,రోడ్డు పక్కన కుప్పలు తీయటం,కాలువలు శుభ్రం చేసి బ్లీచింగ్ చేయటం,ముళ్ళపొదలు తోలగించటం,చేతి బోర్లు రిపేరు,ఒహెచ్‌యస్‌ఆర్ ట్యాంకులు శుభ్రం చేయటం,మాలథియాన్ స్ప్రేచేయటం,సాయంకాలం పాగింగ్ చేయటంతో కార్యక్రమాలు చేసి ముగించటం జరిగింది.కార్యక్రమంలో భాగంగా జిల్లా పంచాయితీ అధికారి, ఆరూరు గ్రామ సర్పంచ్ కేశవులును యస్‌డబ్లుపిసి షేడ్‌ను చక్కగా నిర్వహించడంతో ఘనంగా సన్మానించినారు.మండలంలో చక్కగా పనిచేయుచున్న హరితరాయబారులు,సచివాలయ సిబ్బందిని శ్రీరామాపురం పంచాయితీ నందు సన్మానించినారు.ఈకార్యక్రమంలో డివిజనల్ పంచాయితీ అధికారి పార్వతి,జిల్లా శిక్షణ కేంద్రం డిపిఆర్‌సి ఐయన్ షణ్ముగం,యంపిడిఓ శివప్రసాద్‌వర్మ,మండల విస్తరణ అధికారి లక్ష్మిపతి,వైస్ సర్పంచ్ శివయ్యనాయుడు,గ్రామప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

నాగలాపురంలో స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర ర్యాలీ

నాగలాపురం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త: ప్రతి ఒక్కరు తమ చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం పిలుపునిచ్చారు. శనివారం ఉదయం నాగలాపురం ఎంపీడీవో కార్యాలయానికి ఎమ్మెల్యే చేరుకుని స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర ర్యాలీలో పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వం పిలుపు మేరకు ప్రతినెల మూడో శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమం ద్వారా అన్ని ప్రభుత్వకార్యాలయాలతో పాటు ప్రతి ఒక్క చోట పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతోందన్నారు. కార్యక్రమంలో అధికారులతో పాటు ప్రజాప్రతినిధులు, యువకులు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేశారు. ఈ క్రమంలో ఎంపీడీవో కార్యాలయం నుంచి ఆర్టీసీ బస్టాండ్ వరకు సాగిన ఈ ర్యాలీలో స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందాం అనే నినాదాలతోసాగించి, చివరగా అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలతో కలసి ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర స్థాపనకు కృషి చేద్దాం

నారాయణవనం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :

మండలకేంద్రంలోని నారాయణవనం మేజర్ పంచాయతీ కార్యాలయంలో మూడవ శనివారం ఉదయం స్వర్ణాంధ్ర- స్వచ్ఛా ంధ్ర కార్యక్రమం జరిగింది. మాజీ నెడ్ క్యాప్ ఛైర్మన్ ఆర్‌డి ఏకాంబరం మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యంగా వుండాలంటే తప్పక పరిశుభ్రతను పాటించాలని కోరారు. అలాగే కొండలచెరువు పంచాయతీ కార్యాలయాల వద్ద స్వర్ణాంధ్ర- స్వచ్ఛా ంధ్ర నిర్వహించారు. అనంతరం ర్యాలీలు నిర్వహించారు. అలాగే ఎస్‌డబ్లుపిసిల వద్ద చెట్లను నాటారు. ప్రతి ఇంటికి చెత్త కుండీలను అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ గుణశేఖర్, మాజీ ఉప సర్పంచ్ కెఎస్ రవి, మాజీ సర్పంచ్ పళణిరెడ్డి, నారాయణవనం సర్పంచ్ కెజి శారదమ్మ గణేషన్, ఇఓపిఆర్‌డి డాక్టర్ వేణయ్య, ఇఓ కెపి షణ్ముగం, డాక్టర్ దర్శిత్‌రాజ్, డాక్టర్ రాగసుధ, లక్ష్మణన్, రామన్, దొరైరాజ్, సిబ్బంది పాల్గొన్నారు.

కళ్యాణ వేంకటేశ్వరునికి ఘనంగా ఊంజల్‌సేవ

నారాయణవనం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త : నారాయణవనంలోని కల్యాణవెంకటేశ్వరుని ఆలయం శనివారం భక్తులతో కిటకిటలాడింది. అంతకు ముందు అమ్మవారిని,స్వామివారిని సుప్రభాత సేవలతో మేల్కొలిపి సుగంధద్రవ్యాలతో అభిషేకించారు. అనంతరం అమ్మవారిని అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. సాయంత్రం తిరుచ్చివాహనంపై ఊరేగించారు. గంట పాటు ఊంజల్‌సేవ నిర్వహించారు. ఆలయ పర్యవేక్షకులు నాగరాజు, ఆర్జితం ఇన్స్‌పెక్టర్ భరత్, సిబ్బంది కైలాసం, అర్చకులు పాల్గొన్నారు.

పుట్టగొడుగుల పెంపకంపై శిక్షణకు ఆహ్వానం

తిరుపతి విద్య ఫిబ్రవరి 15 ప్రభాత వార్త పద్మావతి మహిళా వర్సిటీ లైవ్లీహుడ్ బిజినెస్ ఇంక్యుబేటర్ సెంటర్లో పుట్టగొడుగుల పెంపకంపై శిక్షణకు ఆసక్తిగల మహిళా అభ్యర్థుల నుంచి ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కోర్డినేటర్లు ప్రొఫెసర్ జీవనజ్యోతి, సావిత్రి,సుజాతమ్మ ఒక ప్రకటనలో తెలిపారు.మూడు నెలల కాలవ్యవధిగల ఈ శిక్షణ ఫిబ్రవరి చివరి వారం నుంచి ప్రారంభం కానున్నట్లు పేర్కొన్నారు.ఇంటర్ విద్యార్హత కలిగిన మహిళా అభ్యర్థులు ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు 9885244006 నంబర్ నందు సంప్రదించాలని కోరారు.

ఎమర్జెన్సీ సేవలను సైతం నిలిపివేస్తాం

తిరుపతి విద్య ఫిబ్రవరి 15 ప్రభాత వార్త.

ఎస్వీ వెటర్నరీ వర్సిటీలో జూడాల సమ్మె తారాస్థాయికి చేరింది.గౌరవవేతనాన్ని పెంచాలంటూ నిరవధిక నిరసన 13వరోజుకు చేరింది. సమ్మెలో భాగంగా శనివారం వర్సిటీలో పశువైద్యశాలలో మూడవ రోజు అన్ని రకాల ఓపీలు,ఓటీలను వెటర్నరీ జూడాలు స్తంభింపజేశారు. దీంతో రైతులు,పెట్ యజమానులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన రైతులు వైద్య విద్యార్థుల సమ్మెతో వైద్యశాల నుంచి వెనుదిరగాల్సి వచ్చింది.పశువైద్యశాల ఎదుట పెద్ద సంఖ్యలో యూజీ,పీజీ విద్యార్థులు స్టైఫండ్ పెంచాలని,న్యాయం చేసేవరకు సమ్మె విరమించమంటూ నినదిస్తూ బైటాయించారు.అనంతరం వారు మాట్లాడుతూ గత 13 రోజులుగా విధులు బహిష్కరించి న్యాయమైన డిమాండు కోసం పోరాడుతుంటే ప్రభుత్వం, వర్సిటీ అధికారులు స్పందించకపోవడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు.అధికారుల తీరు మారకుంటే రానున్న రోజులలో అత్యవసర సేవలను నిలిపివేస్తామని హెచ్చరించారు.యూజీ విద్యార్థులకు రూ.25వేలు, పీజీ విద్యార్థులకు రూ.50వేలు,పీహెచ్‌ఎ విద్యార్థులకు రూ.75వేలు గౌరవవేతనం ఇచ్చేవరకు సమ్మెను విరమించేది లేదని హెచ్చరించారు.ప్రజలు, రైతుల తమకు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు.

పోషన్ బీ బడాయి బీ శిక్షణ కార్యక్రమం

పుత్తూరురూరల్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త: పోషన్ బీ బడాయి బీ గత మూడురోజులుగా రెండు బ్యాచ్‌లుగా ఏర్పడి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. శనివారం మూడో రోజు శిక్షణ కార్యక్రమం ముగింపు కార్యక్రమానికి ఎంఈవో-2 బాలసుబ్రహ్మణ్యం, గేటు పుత్తూరు జడ్పీ హైస్కూలు హెచ్‌ఎం కె.జె.వేములు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడు రోజుల శిక్షణ కార్యక్రమంలో నేర్చుకున్న కొత్త విషయాలను అంగన్‌వాడీ కేంద్రాల్లో, ప్రీ స్కూలు పిల్లలకు నాణ్యమైన నైపుణ్యమైన విద్యను అందించాలని అంగన్‌వాడీ కార్యకర్తలకు సూచించారు. జడ్పీ హైస్కూలు బాలికలకు స్పెషల్ ఎడ్యుకేషన్ టీచరు జగదీశ్వర్ పిల్లల్లో వికలంగత్వాని ముందుగా ఎలా తెలుసుకోవాలి అనే విషయాలను అంగన్‌వాడీ కార్యకర్తలకు తెలియజేశారు. పిల్లలకు మంచి ఆరోగ్యం పోషణ ముర్రిపాలు, తల్లిపాలు పాటించడం వల్ల సాధ్యమవుతుందని సీహెచ్‌సీ హిమబిందు తెలిపారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సంధ్య, గీతాంజలి, అనిత, అంగన్‌వాడీ కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఐటీఐలో స్వచ్ఛాంధ్ర కార్యక్రమం

విజయపురంలో, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త: మండలంలోని మాధవరం ప్రభుత్వ ఐటీఐలో స్వచ్ఛాంధ్ర కార్యక్రమం శనివారం నిర్వహించారు. విద్యార్థులు ఐటీఐ, పరిసరాలను శుభ్రం చేసి మొక్కలు నాటించారు. ఎల్ల సముద్రం ఎస్టీ కాలనీలో ర్యాలీ నిర్వహించి, తడి చెత్త, పొడి చెత్త వేరు పరచడం గురించి వివరించారు. అనంతరం విద్యార్థులచే స్వచ్ఛత ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ లలిత, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

గురుకుల ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోండి

శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

శ్రీకాళహస్తిలోని కాసాగార్డెన్ వద్ద ఉన్న బాలికల గురుకులంలో ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపల్ మాధవీలత ఓ ప్రకటనలో కోరారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకులాల్లో 2025-26 సంవత్సరాలకు సంబంధించి విద్యార్థులు మార్చి 6లోపల దరఖాస్తు చేసుకోవాలని ఆమె కోరారు. దరఖాస్తులు ఆన్‌లైన్‌లో పంపాలన్నారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ప్రవేశ పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ఉత్తీర్ణతా శాతాన్ని బట్టి సీట్లు కేటాయించబడుతుందని మాధవీలత ప్రకటనలో పేర్కొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతో పరిపూర్ణ ఆరోగ్యం

సూపరింటెండెంట్ డాక్టర్ అరుణ

చంద్రగిరి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త: పరిసరాల పరిశుభ్రతతో పరిపూర్ణ ఆరోగ్యం లభించగలదని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అరుణ అన్నారు. స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఆమె వైద్య సిబ్బందితో కలసి చెత్తను తొలగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర విజయవంతం చేయడంలో తాము సైతం భాగస్వాములవుతున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ నివాస, ఉద్యోగ ప్రదేశ పరిసరాలను శుభ్రంగా వుంచుకోవడం ద్వారా ఆహ్లాదకరమైన వాతావరణం, మనస్సుకు సానుకూలత లభించగలదన్నారు. అంతకు ముందు వైద్య సిబ్బందితో ఆమె ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కవిత, డాక్టర్ ఘూష్మా, ఫిజియోథెరపిస్ట్ సోమశేఖర్, వైద్య సిబ్బంది, హోమియోపతి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

-పిచ్చినాయుడు పల్లిలో .. మండల పరిధిలోని పిచ్చినాయుడు పల్లిలో ఎంఎల్‌ఏ పులివర్తి నాని ఆదేశాల మేరకు టిడిపి నాయకులు కె.హరి, రాజేష్ ఆధ్వర్యంలో సచివాలయ ఉద్యోగులు, సంఘమిత్ర, గ్రామస్థులతో కలసి పరిసరాలను పరిశుభ్రం చేశారు. భావితరాలకు మనం అందించగలిగే ఆస్తి పరిశుభ్రమైన వాతావరణం మాత్రమే అన్నారు.

తిరుచ్చి వాహనంపై దేవేరులతో శ్రీనివాసుడు

చంద్రగిరి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త: శ్రీనివాస మంగాపురంలో వెలసియున్న కల్యాణ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శనివారం శ్రీనివాసుడు తనదేవేరులు శ్రీదేవి భూదేవి సమేతంగా తిరుచ్చి వాహనంపై తిరుమాడ వీధులలో విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ వరలక్ష్మి, ఏఈఓ ఎం.గోపినాథ్, సూపరింటెండెంట్ వల్లంశెట్టి రమేష్‌బాబు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ ద్వారక మునికుమార్, ఆర్జితం ఇన్‌స్పెక్టర్ అనుంబట్టు ధనశేఖర్, అర్చకులు కళ్యాణ సుందర్, సిబ్బంది గోపాల్ భట్టాచార్య సంతాన కృష్ణన్, ఎన్.విష్ణుమూర్తి, సుబ్రమణ్యం, జలంధర్, తదితరులు పాల్గొన్నారు.

జనసేనలో చేరిన కొట్టిడి మధు

శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

శ్రీకాళహస్తిలోని ఓ సామాజిక వర్గానికి చెందిన కొట్టిడి మధు శనివారం జనసేన పార్టీలో చేరారు.ఈ మేరకు జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో నియోజకవర్గ ఇన్‌చార్జి వినూత కోట సమక్షంలో పార్టీ సభ్యత్వాన్ని తీసుకున్నారు.శ్రీకాళహస్తిలోని మాజీ వైకాపా పట్టణ అధ్యక్షుడుగా సేవలందించిన కొట్టిడిమధు జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ సిద్ధాంతాలు నచ్చి పార్టీలో చేరినట్లు తెలిపారు. సుమారు 6 సంవత్సరాల పాటు వైకాపాకు సేవలందించిన కొట్టిమధు తమ పార్టీలో చేరటం ముదావహం ని వినూత కోట అన్నారు.ఈ కార్యక్రమాల్లో జనసేన పార్టీ నాయకులు తోట గణేష్, కావలి శివకుమార్, పేట చంద్రశేఖర్, రాజ్యలక్ష్మీ, లక్ష్మీ,కవిత, సురేష్, వెంకటరమణ,దుమ్ముర్రాయల్,దినేష్ తదితరులు పాల్గొన్నారు.

అన్నదానానికి విరాళం

శ్రీకాళహస్తిరూరల్,ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని ఏర్పేడు మండలం నిగుడిమల్లం గ్రామంలో వెలసి పరశురామేశ్వరాలయంలో నిత్యాన్నదాన పథకానికి శనివారం ఉష అనే భక్తురాలు రూ.10,116లు విరాళం అందించినట్లు ఇఓ రామచంద్రారెడ్డి వివరించారు. ఇటీవల ఈ ఆలయానికి వస్తున్న భక్తులు హుండీల్లోనూ, నిత్యాన్నదాన పథకానికి విరాళాలు అందిస్తున్నారు.ఈ నేపథ్యంలో శనివారం సోనివిజన్ షోరూం అధినేత భాస్కర్‌మూర్తి సతీమణి ఉష దర్శించుకున్నారు.అలాగే త్వరలో 55 ఇంచిల టీవిని దేవస్థానంకు వచ్చే భక్తుల వీక్షణకు అనుకూలంగా అందిస్తామని ఉష ఆలయ చైర్మెన్ బత్తల గిరిబాబునాయుడు అభ్యర్థనకు భరోసా ఇచ్చారు. ఆమె రాక సందర్భంగా ఆలయం వద్ద చైర్మెన్ వేదపండితులతో స్వాగతం చెప్పారు.ఉష తన భర్త పుట్టిన రోజు సందర్భంగా 10,116లు విరాళంగా అందించి నిత్యాన్నదానంను అందించాలని కోరారు.

25 నుంచి తొండమాన్‌పురం బ్రహ్మోత్సవాలు

శ్రీకాళహస్తి,రూరల్,ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి మండలం తొండమాన్‌పురంలో వెలసిన శ్రీదేవి,భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ఈ నెల 25 నుంచి ప్రారంభం కానుంది.ఈ మేరకు శనివారం ఆలయ ఆవరణలో బ్రహ్మోత్సవ ఆహ్వాన పత్రికలరు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాలను జెయిఓ వీరబ్రహ్మం సారధ్యంలో ఆవిష్కరణ కార్యక్రమాలను ఏర్పాటు చేసారు.కార్యక్రమాల గురించి వివరిస్తూ25న అంకురార్పణతో కార్యక్రమాలు ప్రారంభం అవుతాయని తెలిపారు.26న ధ్వజారహణం శేష వాహనం, 27న హంసవాహనం 28న సింహావాహనం,మార్చి 1న హనుమంతి వాహనం, 2న కళ్యాణోత్సవం గరుడవాహనం, 3న గజవాహనం సేవ, 4న చంద్రప్రభవాహనం, 5న రథోత్సవం, అశ్వవాహనం, 6న చక్రస్నానం, ధ్వజావరోహణం, 7న పుష్పయాగం నిర్వహించబడుతుందని వివరించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రతి రోజూ స్వామి వారికి ఉదయం 9 నుంచి 11 గ ంటల వరకు తిరుమంజనం నిర్వహించబడుతుందన్నారు.అలాగే ప్రతి రోజూ సాయంత్రం 5.30గంటలకు ఊంజల్ సేవలు ఉంటాయని భక్తులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఈ నెల 18న ఉదయం 10 నుంచి 12గంటల వరకు కోయిళ్వార్ తిరుమంజనం నిర్వహించనున్నట్లు వివరించారు.ఈ కార్యక్రమాల్లో డెప్యూటీ ఇఓ దేవేంద్రబాబు,టెంపుల్ ఇన్స్పెక్టర్ రవికుమార్‌రెడ్డి, జి వవెంకటేశ్ ఆలయ సిబ్బంది అర్చకులు హాజరయ్యారు.

డిజిటల్ గుర్తింపు కార్డుల నమోదు ప్రక్రియ సజావుగా జరగాలి

శ్రీకాళహస్తిరూరల్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి వ్యవసాయశాఖ పరిధిలోని రైతులు ప్రభుత్వ పథకాలు, వెసులుబాట్లు,సబ్సీడీలు ఇతర సదుపాయాలు పొందుటకు డిజిటల్ విధానాన్ని అనుసరించాలని జిల్లా వ్యవసాయాధికారి ప్రసాద్‌రావు అన్నారు. శనివారం మండలంలోని రాచగున్నేరి పంచాయతీలో రైతు విశిష్ట డిజిటల్ గుర్తింపు కార్డుల నమోదు కార్యక్రమాలను ఆయన పరిశీలించారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పథకాలు లబ్దిపొందటానికి డిజిటల్ నమోదు ఎంతో అవసరం అన్నారు. ఇందుకు రైతు పాస్‌పుస్తకం,ఆధార్‌కార్డు,ఆధార్‌లింక్ అయిన ఫోన్ నెంబర్‌తో రైతు సేవ కేంద్రాలకు వెళ్ళి డిజిటల్ గుర్తింపు కార్డు కోసం నమోదు చేసుకోవాలని పిలుపు నిచ్చారు.ఈ గుర్తింపు కార్డు ఉంటే ప్రభుత్వ సబ్సీడీ పిఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, ఇతర వ్యవసాయ సంబంధిత పథకాలు పొందటానికి వీలవుతుందన్నారు.ఈ కార్యక్రమాల్లో సహాయ వ్యవసాయ సంచాలకులు రమేష్‌రెడ్డి,శ్రీకాళహస్తి వ్యవసాయాధికారి సుధాకర్‌రెడ్డి, ఎఇఓ సూర్యప్రకాష్‌రెడ్డి, విఏఏ పావని గ్రామ రైతులు పాల్గొన్నారు.

స్వచ్ఛ ఆంధ్రదివస్

శ్రీకాళహస్తిరూరల్,ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి మండలంలోని చెర్లోపల్లి గ్రామానికి సమీపంలోని టూరిజం శాఖకు సంబంధించిన హరిత హోటల్‌లో శనివారం స్వచ్ఛ ఆంధ్ర దివాస్ కార్యక్రమాలను డివిజనల్ మేనేజర్ శ్రీనివాస్ మేరకు మేనేజర్ రమేష్ సారధ్యంలో కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా యూనిట్ పరిసరాలు, చిల్డ్రన్స్ ప్లే ఏరియా,టూరిజం సిబ్బంది శుభ్రపరచారు. ఈ పథకం ప్రధాన లక్ష్యం పౌరులకు పరిశుభ్రత ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు. శుభ్రపరచే కార్యక్రమాలలో పాల్గొనేలా వారిని ప్రోత్సహించటం అని వివరించారు. దీనిని ప్రభుత్వం ప్రతి నెల 3వ శనివారం నిర్వహించాలని ఆదేశించారు.

విద్యార్థుల్లో క్రమశిక్షణపై ఎస్ఐ అవగాహన

నాగలాపురం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త: సామాజిక మాధ్యమాల ప్రభావం విద్యార్థుల్లో విపరీత ప్రవర్తన క్రమశిక్షణపై స్థానిక ఎస్ఐ సునీల్‌కుమార్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శనివారం ఉదయం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్లస్ విద్యార్థుల ప్రార్థనా సమావేశానికి స్థానిక ఎస్ఐ సునీల్‌కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులపై సామాజిక మాధ్యమాల ప్రభావం చేత ప్రవర్తనలో వస్తున్న మార్పులను గురించి, 18 సంవత్సరాల లోపు విద్యార్థులు ఏ విధమైన క్రమశిక్షణ కలిగి ఉండాలని తెలిపారు. సామాజిక మాధ్యమాల ప్రభావానికి లోను కాకుండా కష్టపడి చదువుకోవాలన్నారు.

తిరుపతి డివిజన్

పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్య సంరక్షణ

తిరుపతి విద్య ఫిబ్రవరి 15 ప్రభాతవార్త పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్య సంరక్షణ సాధ్యమవుతుందని వీసీ సీహెచ్ అప్పారావు పేర్కొన్నారు.ఎస్వీయూలో ప్రతి మూడవ శనివారం జరిగే క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంలో ఆయన అధ్యాపకులు, విద్యార్థులతో కలసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా క్రమం తప్పకుండా ప్రతి విభాగాలలో పరిశుభ్రతకు పెద్దపీటవేస్తూ ప్రతి నెల మూడవ శనివారం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామనితెలిపారు.పరిశుభ్రతతోఆహ్లాదకరవాతావరణాన్ని వర్సిటీలో కల్పించేందుకు విద్యార్థులు, ఉద్యోగులు, అధ్యాపకులు భాగస్వామ్యులు కావాలని పిలిపునిచ్చారు.కామర్స్ అండ్ కంప్యూటర్సైన్సు ప్రిన్సిపల్ నరసయ్య,డీన్ ఆచార్య కె సి రాయుడు,లైబ్రరీ డైరెక్టర్ సురేంద్రబాబు, ఎన్ఎస్ఎస్, మీడియా కోఆర్డినేటర్ డాక్టర్ హరికృష్ణ,ప్రిన్సిపల్స్, అధ్యాపకులు,విద్యార్థులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై విద్యార్థినులకు అవగాహన

తిరుపతి విద్య ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

పద్మావతి మహిళా వర్సిటీ ఇందిరా ప్రియదర్శిని ఆడిటోరియం వేదికగా సత్యన్న సేన సంస్థ ఆధ్వర్యంలో వర్సిటీ విద్యార్థినులకు సైబర్ సెక్యూరిటీ అండ్ సైబర్ క్రైమ్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమానికి ఇండియన్ సర్వర్స్ ఫౌండర్ అండ్ సీఈఓ సాయి సతీష్ ముఖ్యఅతిథిగా విచ్చేసి సైబర్ నేరాలు జరిగే విధానం,అప్రమత్తంగా ఉండాల్సిన అంశాలపై ప్రాక్టికల్గా విద్యార్థులకు అవగాహన కల్పించారు. మొబైల్ హాక్ కు గురయ్యే సన్నివేశాన్ని ఆయన చేసి చూపించిన ప్రక్రియ విద్యార్థులను,సిబ్బందిని ఆశ్చర్యానికి గురిచేసింది. అనంతరం విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించి వారి అనుమానాలను నివృత్తి చేశారు.ఈ కార్యక్రమంలో డీన్ డాక్టర్ కాత్యాయిని,డాక్టర్ ఏ లత,సత్యన్న సేన ప్రెసిడెంట్ బాలసుబ్రమణ్యం,సభ్యులు సుబ్బారెడ్డి,శివారెడ్డి,భాస్కర్, విశ్వ,సోము, జయా,వినోద్, రాజేష్,నరసింహ,పోలీసులు హాజరయ్యారు.

సైన్స్ డ్రామా ఫెస్టివల్ గోడ పత్రికలు ఆవిష్కరణ

తిరుపతి విద్య ఫిబ్రవరి 15 ప్రభాత వార్త

ఎస్వీయూ ఈనెల 28 జాతీయ సైన్స్ డే సందర్భంగా కర్ణాటక రామయ్య వర్సిటీలో 20,21 తేదీలలో అన్వేషణ పేరుతో సైన్స్ డ్రామా ఫెస్టివల్‌లో పాల్గొనే ప్రతిభా వంతులను ఎంపిక చేయనున్నారు.ఇందుకు సంబంధించిన గోడ పత్రికలను శనివారం వర్సిటీలో వీసీ అప్పారావు, రిజిస్ట్రార్ భూపతి నాయుడు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో డీన్ ఎన్ సి రాయుడు,ఆచార్య మ

గూడూరు డివిజన్

ప్లాస్టిక్ భూతాన్ని తరిమేద్దాం... పర్యావరణాన్ని కాపాడుదాం

- ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ

సూళ్లూరుపేట, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త : ప్లాస్టిక్ భూతాన్ని తరిమేసి పర్యావరణాన్ని కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరు నడుం బిగించాలని సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ విజ్ఞప్తి చేశారు. శనివారం కోగిలి జయరామిరెడ్డి సేవాసంస్థ, రోటరీ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో ప్లాస్టిక్ వాడకాన్ని ఆపుదాం, పర్యావరణాన్ని కాపాడుదాం అనే నినాదంతో కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ పచ్చజెండా ఊపి ప్రారంభించారు. స్థానిక ఆర్టీసీ బస్టాండు వద్ద నుంచి విద్యార్థులు, వివిధ సేవాసంస్థలకు చెందిన ప్రతినిధులు, పార్టీలకు అతీతంగా తరలి వచ్చిన నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే విజయశ్రీ, సేవాసంస్థల ప్రతినిధులు పట్టణ పురవీధుల గుండా ర్యాలీ చేస్తూ ప్రజలకు, వ్యాపారులకు గుడ్డ సంచులను పంచిపెట్టారు. విద్యార్థులు పెద్దఎత్తున ప్లాస్టిక్ కవర్లు వద్దు, గుడ్డ సంచులు ముద్దు అని నినాదాలు చేస్తూ ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయానికి వెళ్లి కార్యాలయంలోని రెవెన్యూ అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ దబ్బల శ్రీమంత్‌రెడ్డి, కమిషనర్ చిన్నయ్య, టిడిపి నేతలు తిరుమూరు సుధాకర్‌రెడ్డి, ఆకుతోట రమేష్, మాధవనాయుడు, ఎజి కిషోర్, బిజెపి నేతలు టి.ఆదినారాయణరెడ్డి, అత్తిరాల కిరణ్‌కుమార్, ఆరణి విజయభాస్కర్‌రెడ్డి, విజయమ్మ, వేనాటి ధనంజయరెడ్డి, రోటరీ క్లబ్ కార్యదర్శి కె.రామకృష్ణ, కోగిలి జయరామిరెడ్డి సేవాసంస్థకు చెందిన కోగిలి సురేష్‌రెడ్డి, అంకిరెడ్డి కృష్ణారెడ్డి, ఉదయకుమార్, రాజేష్, మహేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు సూళ్లూరుపేటలో విద్యుత్ కోత

సూళ్లూరుపేట, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త : సూళ్లూరుపేట పట్టణంలో ఆదివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ కోత అమల్లో ఉంటుందని విద్యుత్ శాఖ ఏడీఇ శేఖర్ శనివారం తెలిపారు. 220 కెవి సబ్‌స్టేషన్ మరమ్మతులు నిమిత్తం మన్నేముత్తేరి, కోటపోలూరు, అటకానితిప్ప, మంగానెల్లూరు, డివి సత్రం సబ్‌స్టేషన్ల పరిధిలోని పరిశ్రమలు, పలు ప్రాంతాల్లో విద్యుత్ కోత ఉంటుందన్నారు. అలాగే శ్రీహరికోటలో విద్యుత్ కోత అమలు చేస్తున్నట్లు తెలిపారు. సూళ్లూరుపేటలోని శ్రీచెంగాళమ్మ సబ్‌స్టేషన్ పరిధిలో మన్నేముత్తేరి సబ్ స్టేషన్ పరిధిలోను విద్యుత్ కోత ఉంటుందని తెలిపారు. వినియోగదారులు సహకరించాలని ఏడిఇ విజ్ఞప్తి చేశారు.

బజారులో ఆక్రమణల క్రమబద్ధీకరణకు చర్యలు

సూళ్లూరుపేట, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త : సూళ్లూరుపేట బజారువీధిలోని బావూజీ వీధి, కచ్చేరి వీధిలలో ఆక్రమణలను క్రమబద్ధీకరించేందుకు మున్సిపల్ అధికారులు నడుంబిగించారు. శనివారం కమిషనర్ కె.చిన్నయ్య, టిపిబిఓ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో పోలీసుల సహకారం తీసుకుని ఆక్రమణలను క్రమబద్ధీకరించేందుకు శ్రీకారంచుట్టారు. గత ఏడాది క్రితం రెండు వీధుల్లోని రోడ్లను పెద్దఎత్తున విస్తరించినప్పటికీ ఆక్రమణదారుల చొరబాట్లు, దీనికితోడు రోడ్డుమార్జిన్ వ్యాపారులు యథేచ్ఛగా రోడ్డును ఆక్రమించడంతో బజారువీధుల్లో ట్రాఫిక్ రద్దీ ఎక్కువయింది. కనీసం పాదచారులు, ద్విచక్ర వాహనాలు కూడా వెళ్లేందుకు నానా అవస్థలు పడుతూ వస్తున్నారు. ఈ నేపథ్యంలో మున్సిపల్ అధికారులు స్పందించి చర్యలు చేపట్టడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాగా, కొందరు వ్యాపారులు అకస్మాత్తుగా ఆక్రమణలు తొలగించడం పట్ల నిరసన వ్యక్తం చేశారు. తమకు ముందుగా సమాచారం ఇవ్వకుండా ఆక్రమణలు తొలగిస్తే మా వ్యాపారాలు దెబ్బతింటాయని కమిషనర్‌తో అన్నారు. ఇందుకు కమిషనర్ స్పందిస్తూ రోడ్డుపై వ్యాపారాలు చేసుకోవడం మంచిపద్ధతి కాదని, ఎందుకు సమాచారం ఇవ్వాలని వ్యాపారులకు సున్నితంగా తెలిపారు. ఇదేవిధంగా ఆర్‌అండ్‌బి రోడ్డుపై ఉన్న ఆక్రమణలను తొలగించాలని పలువురు కోరుతున్నారు.

దివ్యాంగుల్లోని సృజనాత్మకతను వెలికితీయాలి:సిడిపిఓ

తిరుపతి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త: దివ్యాంగులలోని సృజనాత్మకతను వెలికితీయడానికి అంగన్‌వాడీ వర్కర్లు కృషి చేయాలని సిడిపిఓ ప్రదీప అన్నారు. శనివారం పోషన్‌బి, పడాయి బి శిక్షణ ముగింపు కార్యక్రమం కమ్మకండ్రిగలోని చేకూరి నాగమ్మ ఎరమనాయుడు జడ్‌పి ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భవతులు, బాలింతలు, పిల్లలపట్ల తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు. అనంతరం ఆటపాటలు, కథలు,సంసిద్ధత, సాంస్కృతిక కార్యక్రమాలకు సంబంధించిన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు పావని, రేవతి, బిపిసి ఆశాలతాదేవి, మనోహర్, రాజేశ్వరి పాల్గొన్నారు.

మా బడి మాకు కావాలి

కోట, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త : మేజర్ పంచాయతీ కోటలోని శ్రీలక్ష్మమ్మ గిరిజన కాలనీ ప్రజలు సర్పంచ్ వెంకటరమణమ్మ, విద్యాకమిటీ ఛైర్మన్ పార్వతి ఆధ్వర్యంలో శనివారం తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ వెంకటరమణమ్మ మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకొచ్చిన 117 జీఓతో తమ పాఠశాలను విలీనం చేయడం వలన కాలనీలో చదువుకుం టున్న చిన్నారులు శ్యామసుందరపురంలో ఉన్న పాఠశాలకు వెళ్లాలని అధికారులు చెప్పడం భావ్యం కాదన్నారు. గిరిజన విద్యార్థులు అంతదూరం వెళ్లి చదువుకోలేరని చెప్పారు. 1, 2 తరగతులను ఫౌండేషన్ స్కూలు పేరుతో ఉంచి, 3, 4, 5 తరగతుల విద్యార్థులను తరలించడం సబబుకాదన్నారు. అంతదూరం వెళ్లి రాకపోకలు సాగించాలంటే రోడ్డును దాటే సమయంలో కష్టతరమన్నారు. ఏదయినా జరగరాని సంఘటన జరిగితే అందుకు ఎవరు బాధ్యత వహిస్తారని అధికారులను ప్రశ్నించారు. తమ పాఠశాలను 1 నుంచి 5 తరగతుల వరకు ఇక్కడే కొనసాగించాలని కోరారు. అనంతరం ఎంపిడిఓ, ఎంఇఓకు వినతిపత్రం అందజేశారు.

నూతన విద్యావిధానంపై అవగాహన

కోట, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త : కోటలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో శనివారం ఎంఇఓ మస్తానయ్య ఆధ్వర్యంలో నూతన విద్యా విధానంపై ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో స్కూల్ కాంప్లెక్స్‌లు 6 ఉండేవని, ప్రస్తుతం నాలుగుగా కుదించినట్లు తెలిపారు. అవి కోట జిల్లా పరిషత్ బాలుర, బాలికల, చిట్టేడు, పెదగోవిందపల్లి స్కూలు క్లస్టర్‌గా విభజించినట్లు పేర్కొన్నారు. నూతన విద్యా విధానంపై ఆన్‌లైన్‌లోను, ప్రత్యక్షంగా బోధించే అంశంపై వివరించారు. ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుంటే క్లిష్టమైన పాఠ్యాంశాలు సైతం సులువుగా అర్థమయ్యేలా బోధించవచ్చని తెలిపారు. జాతీయ, దేశ నాయకులు, మేధావులు, ఉద్యమకారులు దేశానికి అందించిన సేవలు, సాధించిన విజయాలను విద్యార్థులకు ఎప్పటికప్పుడు తెలియజేస్తూ ఉత్సాహపరచాలన్నారు.

మూడు నెలలుగా సచివాలయాల్లో పనిచేయని కంప్యూటర్లు

కోట, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త : మేజర్ పంచాయతీ కోటలోని సచివాలయం-1, 3లలో మూడు నెలలుగా కంప్యూటర్లు పనిచేయకపోవడంతో వివిధ పనుల మీద వచ్చే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులకు తెలియజేసినా పట్టించుకోలేదని ఆయా సచివాలయాల ఉద్యోగులు చెప్తున్నారు. వివిధ పనులపై సచివాలయాలకు ప్రజలు వెళుతుంటే అక్కడ సిబ్బంది, ఉద్యోగులు కంప్యూటర్లు పనిచేయడం లేదు, సచివాలయం-2కు వెళ్లాలంటూ చెప్తున్నారు. దీంతో అక్కడికి, ఇక్కడికి తిరగలేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి కంప్యూటర్లను బాగు చేయించాలని ప్రజలు కోరుతున్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి : డిఎల్‌పిఓ

కోట, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త : మన పరిసరాలు, ప్రార్థన మందిరాలు, పరిశ్రమలు.. ఇలా అన్నింటినీ పరిశుభ్రంగా ఉంచుకోవాలని డిఎల్‌పిఓ వెంకట రమణ అన్నారు. శనివారం కొక్కుపాడు, అల్లంపాడు గ్రామాల్లోని చెత్తతో సంపద కేంద్రాలను ఆయన పరిశీలించి, ఆయా కేంద్రాల్లో వానపాములను వదిలారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నెలా మూడో శనివారం స్వచ్ఛత కార్యక్రమాలు ప్రభుత్వం రూపకల్పన చేసిందన్నారు. ప్రతి నెలా ఒక కొత్త నినాదంతో పరిశుభ్రమైన వాతావరణాన్ని తీసుకురావాలని కోరారు. స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని ప్రతి నెలా మూడో శనివారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మాణం, పబ్లిక్ టాయిలెట్లు, ఇంటింటా చెత్త సేకరణ, తడి-పొడి చెత్త వేరుచేయడం, ఓడిఎఫ్ ప్లస్ మోడల్ విలేజ్.. ఇలా 14 అంశాలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ వి.వేణు, కార్యదర్శులు పాల్గొన్నారు.

తడలో స్వచ్ఛాంధ్రకు ప్రచారం

తడ, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త : తడలో శనివారం స్వచ్ఛాంధ్ర, స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. వీధులు శుభ్రం చేయడం, తడి-పొడి చెత్త వేరు చేయడంపై ఎంపిడిఓ విజయకుమార్ అవగాహన కల్పించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి కొళవి రఘుతో కలిసి పరిశుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయించారు.

రెవెన్యూ లీలలు

- విచారించకుండానే ఫ్యామిలీ సర్టిఫికేట్ జారీ
- 12 మందికి చెందాల్సిన 4.63 ఎకరాల భూమి ఒక్కడే స్వాధీనం
- అన్యాయం జరిగిందని బాధితులు తహసిల్దారు కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేసినా దక్కని ఫలితం

పాలసముద్రం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త: రెవెన్యూ శాఖలో కింది స్థాయి అధికారులకు చేతులు తడిపితే ఎమైనా చేస్తారనేది మరోసారి రుజువు అయ్యింది. క్షేత్ర స్థాయిలో ఎలాంటి విచారణ చేయకుండా ఒక కుటుంబానికి రెవెన్యూ అధికారులు ఫ్యామిలీ సర్టిఫికేట్ జారీ చేయడంతో ప్రస్తుతం ఆ కుటుంబంలోని మిగిలిన సభ్యులు రోడ్డున పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. తమకు జరిగిన అన్యాయంను విచారించి న్యాయం చేయాలని బాధితులు గత మూడు నెలలుగా తహసిల్దారు కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నప్పటికీ వారికి న్యాయం దక్కని పరిస్థితి నెలకొంది. వివరాలిలా వున్నాయి. పాలసముద్రం మండలం వనదుర్గాపురం పంచాయతీ ఎఎడబ్ల్యుకు చెందిన గురవయ్యకు ఇద్దరు భార్యలు. ఒక భార్య చెల్లమ్మకు ఇద్దరు కుమారులు, మరో భార్య సుబ్బమ్మకు 10 మంది సంతానం. సుబ్బమ్మకు నలుగురు కుమారులు, ఆరు మంది కుమార్తెలు వున్నారు. ఈ క్రమంలో గురవయ్యకు తన గ్రామంలో 4.63 ఎకరాల విస్తీర్ణంలో భూమి వుంది. అయితే సుబ్బమ్మ కుమారురుల్లో ఒకరైన చిన్నబ్బ కుటుంబసభ్యులు ఎవ్వరికి తెలియకుండా గురువయ్యకు తాను ఒక్కడే కుమారుడు అని రెవెన్యూ అధికారుల నుండి ఫ్యామిలీ సర్టిఫికేట్ తీసుకోవడంతో పాటు తన తండ్రి గురువయ్య మృతి చెందాడని తండ్రి పేరిట వున్న 4.63 ఎకరాల విస్తీర్ణం భూమిని రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వచ్చి భూమిని తన పేరిట రిజిస్ట్రేషన్ చేసుకున్నాడు. అయితే ఈ విషయంను తమ కుటుంబసభ్యులు ఎవరికి తెలియకుండా చిన్నబ్బ జాగ్రత్తలు తీసుకున్నాడు. ఈ క్రమంలో ఇటీవల చిన్నబ్బ మృతి చెందాడు. చిన్నబ్బకు ఒకు మూగ కుమారుడు, కుమార్తె వున్నది. ఈ క్రమంలో చిన్నబ్బ సోదరి కుమారుడు ఒకరు ట్రాన్స్‌కో కార్యాలయంలో కాంట్రాక్ట్ విధుల కింద పని చేస్తున్నాడు. ఈ వ్యక్తి చిన్నబ్బకు ఒకే కుమారుడు సురేష్ అని తహసిల్దారు కార్యాలయం నుండి మరోసారి ఫ్యామిలీ సర్టిఫికేట్ తీసుకుని చిన్నబ్బ పేరిట వున్న 4.63 ఎకరాల ఆస్తిని సురేష్ పేరిట రిజిస్ట్రేషన్ చేయించాడు. ఆపై సురేష్ తనకు 99 సంవత్సరాల పాటు ఈ 4.63 ఎకరాల భూమిని లీజుకు ఇచ్చినట్లు అందుకుగాను సురేష్‌ను తాను 15 లక్షల రూపాయలు ఇచ్చినట్లు ఒక బాండు పత్రంను సిద్ధం చేసుకున్నాడు. ఈ విషయం కుటుంబంలోని మిగిలిన 11 మంది కుమారులు, కుమార్తెలకు తెలియడంతో తమ తండ్రి ఆస్తిని ఒక్కరే తమలను అమాయకులను చేసి ఒక్కరే కాజేశారని రెవెన్యూ అధికారులు చేసిన తప్పులను సరిదిద్ది తమకు ఆస్తిలో వాటా ఇప్పించేలా చర్యలు తీసుకోవాలని గురువయ్య కుటుంబానికి చెందిన పాపయ్య, కళావతిలతో పాటు మిగిలిని కుటుంబసభ్యులు తహసిల్దారు కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. అయితే ఇది పదిహేను సంవత్సరాల క్రితం జరిగిందని ఈ విషయంపై ఇప్పట్లో తాము ఏమి చేయలేమని ప్రస్తుతం తహసిల్దారు కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న అధికారులు చేతులు ఎత్తివేశారు. ఈ విషయంపై గువరయ్య కుటుంబసభ్యులు తమకు జరిగిన అన్యాయంను కలెక్టర్ సుమిత్‌కుమార్‌ను కలిసి వినతిపత్రం అందించారు. కలెక్టర్ సుమిత్‌కుమార్ ఈ విషయంపై విచారించి చర్యలు తీసుకోవాలని పాలసముద్రం తహసిల్దారును ఆదేశించారు. అయితే ఎప్పుడో జరిగిన వ్యవహారం కావడం, ఇప్పట్లో ఈ విషయంను ఏం చేయాలని తెలియకపోవడంతో ఆమె సైతం మిన్నకుండిపోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఈ వ్యవహారంలో గురవయ్య కుటుంబసభ్యులకు జరిగిన అన్యాయంను చూసి గ్రామస్తులు జాలి పడుతున్నారు. ప్రభుత్వం కల్పించుకుని వారికి న్యాయం చేసేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయండి

శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త : దక్షిణకాశీగా పేరుగాంచి శ్రీకాళహస్తీశ్వరస్వామి దేవస్థానంలో ఈనెల 21నుంచి జరగబోవు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు సంబందించి వివిధ శాఖల అధికారులతో దేవస్థానం కార్యనిర్వహణాధికారి బాపిరెడ్డి మరియు ఆర్డీవో భాను ప్రకాష్‌రెడ్డి, డిఎస్పీ నరసింహ మూర్తిల ఆధ్వర్యంలో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఈఓ మాట్లాడుతూ గతంలో జరిగిన సమీక్ష సమావేశంలో వివిధ శాఖలకు సంబందించిన సిబ్బంది చేపట్టాల్సిన పనులపై చర్చించారు. ఉత్సవాల సమయంలో వాహనాల గ్రామోత్సవానికి సంబందించి వచ్చేటపుడు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని తెలిపారు. అలాగే ఉత్సవాల సమయపాలన పాటించాలని తెలిపారు. కాగా మహాశివరాత్రి, పక్కరోజు రథోత్సవం, సాయంత్రం తెప్పోత్సవంలో అప్రమత్తంగా ఉండాలని కోరారు. పనులపై ఇప్పటి వరకు చేపట్టాల్సిన పనులను తెలిపారు. ఇంకా చేయాల్సిన పనులపై ఆరాతీశారు. కార్యక్రమంలో ఇఓతో పాటు డిఎస్‌పి నరసింహమూర్తి, సిఐ డి.గోపి, మున్సిపల్ కమిషనర్ గిరికుమార్, ఆర్టీసి డిఎం పలుశాఖల అధికారులు పాల్గొన్నారు.

వేతన జీవుల...కన్నెర్ర!

-18లోపు జీతాలు చెల్లించకుంటే నిరసనలు చేపడతాం -ఎస్వీయూ నాన్టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ హెచ్చరిక -రిజిస్ట్రార్‌కు లేఖాస్త్రం సందించిన ఉద్యోగ సంఘాల నాయకులు

తిరుపతి విద్య, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త : గత ఆరు మాసాలుగా ఎస్వీయూలో ఉద్యోగుల జీతాలు సక్రమంగా చెల్లించకపోవడంతో వేతన జీవులు నరకం అనుభవించారు. వేతనాలు ఏరోజు అందు తాయో తెలియని పరిస్థితి.. జీతాలు ఫలానా తారీఖున అందుతాయనే నమ్మకం లేదు. వారి ఇష్టాను సారంగా రెండు నెలలకు ఒక సారి చెల్లిస్తూ వస్తున్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రతి ఉద్యోగికి నెల ఫస్ట్ తారీఖున జీతాలు చెల్లించి తీరుతామంటూ ప్రగల్భాలు పలికారు. నెల ప్రారంభం కాదు కదా..రెండు నెలలకు ఒకసారైనా జీతాలు దక్కేనా అంటూ ఉద్యోగులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాదిలో ఇంతవరకు శాశ్వత ఉద్యోగులు, పెన్షనర్లకు వేతనాలు అందించిన పాపాన పోలేదు. దీంతో ఉద్యోగులు, పెన్షనర్లు ఈఎంఐలు చెల్లించలేక, కుటుంబ అవసరాల కోసం బంగారు నగలు కుదువుపెట్టడం, అప్పులు చేసి జీవనాన్ని సాగిస్తూ వర్సిటీ అధికారుల, ప్రభుత్వ తీరుపై లోలోన మధనపడుతూ తమ బాధను తోటి ఉద్యోగులతో చర్చించుకుంటూ వచ్చారు.

-ఓపిక నశించి... అధికారుల తీరుపై కన్నెర్ర

రాయల సీమకే తలమానికంగా వెలసిల్లుతున్న ఎస్వీయూలో ఉద్యోగుల పరిస్థితి దారుణంగా తయారైంది. చేసిన కష్టానికి సక్రమంగా వేతనాలు అందకపోవడంతో ఆగ్రహం కట్టలు తెచ్చుకుంది. గత ఆరు నెలలుగా ఎంతో సహనంతో ఉన్న ఉద్యోగులలో ఓపిక నశించి అధికారుల తీరుపై కన్నెర్ర చేశారు. వేతనాలను క్రమం తప్పకుండా చెల్లించాలని పలు మార్లు బ్రతిమలాడుకున్నా వర్సిటీ అధికారులు వేతన జీవులు వెతలను బేఖాతర్ చేశారు. దీంతో వర్సిటీ నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసనలకు పిలుపు నిచ్చారు.

-18లోపు చెల్లించకుంటే నిరసనలకు దిగుతాం...!

ఎస్వీయూలో పనిచేస్తున్న ఉద్యోగులకు, పెన్షనర్లకు ఈనెల 18లోపు వేతనాలను చెల్లించకుంటే నిరసనలకు దిగుతామని వర్సిటీ నాన్టీచింగ్ అసోసియేషన్ హెచ్చరించింది. ఈ మేరకు ఆ సంఘం అధ్యక్షులు గుర్రంకొండ శ్రీధర్,కార్యదర్శి సుబ్రమణ్యం రిజిస్ట్రార్ భూపతినాయుడును శనివారం కలసి లేఖాస్త్రాన్ని సందించారు.గత ఆరునెలలుగా తాము పలు మార్లు విన్నవించుకున్నా అధికారులు పట్టించుకోలేదని, గత నెల జనవరి జీతాలు ఇప్పటివరకు చెల్లించకపోవడం దారుణమన్నారు.ఎంతో మంది ఉద్యోగులు జీతాలు అందక కుటుంబ కనీస అవసరాలు తీర్చుకొనేందుకు అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈనెల 18లోపు అధికారులు జీతాలు చెల్లించకపోతే,19వ తేదీ నుంచి వర్సిటీ ఏడీ బిల్డింగ్ ఎదుట ఉదయం 10.30 నుంచి 11గంటలవరకు ప్రతి రోజు నిరసన వ్యక్తం చేస్తామని హెచ్చరించారు.

కూలి కోసం వెళ్ళి మృత్యు ఒడిలోకి...!

చౌడేపల్లి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త: కూలి కోసం వెళ్ళిన వ్యక్తి మృత్యు ఒడిలోకి చేరిన సంఘటన శనివరం చౌడేపల్లిలో చోటు చేసుకొంది. కుటుంబ సభ్యుల కథనం మేరకు...మండలంలోని దుర్గసముద్రం పంచాయతీ బండమీదపల్లికి చెందిన గంగాధరం(28) కూలిపనులు చేసుకొంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఈక్రమంలో పెద్దయల్లకుంట్ల పంచాయతీ చిప్పిలివారిపల్లి, ఊటూరు పరిసర ప్రాంతాల్లోని చింతచెట్ల కాయలు కోసేందుకు వెళ్ళాడు. అక్కడ కాయలు కోస్తుండగా ఉన్నంట్టుండి చెట్టులోంచి గంగాధరం ప్రమాదవశాత్తు కిందకు పడిపోయాడు. చుట్టుపక్కలున్న కూలీలు అతన్ని స్థానిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అప్పటికే అతను మృతి చెందినట్లు వైద్యులు దృవీకరించారు. మృతుడుకి భార్య ఇద్దరు పిల్లలున్నారు. కుటుంబ పోషకుడు అకస్మాత్తుగా మరణించడంతో వీధిన పడ్డ భార్యా పిల్లలను ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

మార్చి 8న జాతీయ లోక్ అదాలత్

- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎంఎస్ భారతి

చిత్తూరు, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త: మార్చి 8వ తేదీ జరుగనున్న జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఎంఎస్ భారతి పేర్కొన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యాయంలో శనివారం మార్చి 8వ తేదీ జరిగే జాతీయ లోక్ ఆదాలత్ నిర్వహణపై సీనియర్ సివిల్ జడ్జి ఎంఎస్ భారతి విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర న్యాయ సేవాధికార సంస్థ, రాష్ట్ర న్యాయ అధికార సంస్థ, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఉమ్మడి చిత్తూరు జిల్లా వ్యాప్తంగా అన్ని కోర్టుల్లో మార్చి 8న జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. రాజీ మార్గంలో కేసులను పరిష్కరించుకోవడం వల్ల సమయం, ధనం ఆదా అవుతుందన్నారు. లోక్ అదాలత్ తీర్పు అంతిమ తీర్పు అని దానిపై అప్పీల్ వుండదన్నారు. లోక్ అదాలత్‌లో అన్ని రకాల రాజీ పడదగ్గ క్రిమినల్, సివిల్ కేసులు, మోటరు వాహనాల కేసులు, చెక్‌బౌన్స్ కేసులు, ఇపి, డివిసి, ఎంసి, బ్యాంకు కేసులు, బిఎస్ఎన్ఎల్, పిఎల్‌పి మొదలగు కేసులు రాజీ చేసుకోవచ్చునన్నారు. జిల్లాలో ఎక్కువ కేసులు పరిష్కరించి చిత్తూరు జిల్లాను లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు పరిష్కరించిన జిల్లాగా నిలబెట్టడానికి కృషి చేయాలని ఆమె కోరారు.

పరిశుభ్రతను పాటిద్దాం : జిల్లా కలెక్టర్

రేణిగుంట ఫిబ్రవరి 15 ప్రభాతవార్త : ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పరిసరాల పరిశుభ్రతను పాటించి ఆరోగ్యవంతంగా ఉండాలని జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ సూచించారు. రేణిగుంట మండలం కరకంబాడి గ్రామపంచాయతీ తారక రామా నగర్ వెర్మీ కంపోస్ట్ ప్లాంట్ ను స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ లో భాగంగా శనివారం కలెక్టర్ తమ సిబ్బందితో సందర్శించారు. స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారులతో కలిసి తడి, పొడి చెత్త నుండి సంపద ఎలా సృష్టించాలో అవగాహన కల్పించారు. సందర్భంగా కలెక్టర్ పారిశుద్ధ కార్మికులను సన్మానించి వారికి పారిశుద్ధ్యానికి సంబంధించిన కిట్లను పంపిణీ చేశారు. కొంతమంది ప్రజలకు వర్మీ కంపోస్ట్ ప్లాంట్ ద్వారా రూపొందించిన ఎరువులను పంపిణీ చేశారు. తడి పొడి చెత్తను వీధుల్లో రోడ్ల పైన కాలువల్లో వేయకూడదని వాటి వల్ల దోమలు ఉత్పత్తి చెంది అంటు రోగాలు సంభవించే ప్రమాదం ఉందన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించాలని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో డిపిఓ సుశీల దేవి, తహసిల్దార్ సురేష్ బాబు, ఎంపీడీవో విష్ణు చిరంజీవి, ఈవోపీఆర్డి ప్రభు, కార్యదర్శి రమేష్, టిడిపి కరకంబాడి క్లస్టర్ ఇంచార్జ్ బుజ్జి నాయుడు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

రహదారి ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత: జేసీ

తిరుపతి కలెక్టరేట్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త : ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ చేసేటప్పుడు తమ కుటుంబ సభ్యులను దృష్టిలో ఉంచుకుని కాపాడు కుంటూ బాధ్యత గల పౌరుడిగా మెలగాలని తిరుపతి సంయుక్త కలెక్టర్ శుభం బన్సల్ వెల్లడించారు.శనివారం ఉదయం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 36వ జాతీయ రహదారి మహోత్సవాల ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జేసీ సంబంధిత రవాణా, పోలీస్, ప్రజా రవాణాశాఖ అధికారులతో , పలువురు డ్రైవర్లు, యువత కలిసి పాల్గొన్నారు. జేసీ మాట్లాడుతూ రహదారి భద్రతా నిబంధనలను ప్రజలు, యువత, వాహన చోదకులు ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ చేసేటప్పుడు తమ కుటుంబ సభ్యులను దృష్టిలో పెట్టుకుని తమ విలువైన ప్రాణాలను కాపాడుకుంటూ బాధ్యత గల పౌరుడిగా మెలగాలన్నారు. జిల్లా రవాణాశాఖ అధికారి కొర్రపాటి మురళీ మోహన్ మాట్లాడుతూ 36వ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల ప్రధాన శీర్షికగా రహదారి భద్రత ప్రచారం-శ్రద్ధ వహించండి అని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని తదనుగుణంగా రహదారి భద్రతపై పలు రకాల వాహన దారులకు, కాలేజీ విద్యార్థులకు మోటార్ వాహనాల నిబంధనల అంశాలపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించి ప్రచారం చేశామని తెలిపారు. మాజీ డెప్యూటీ